





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 280 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 15 జూన్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి



వివరాలు 2లో..

## కొత్త బార్లకు లైసెన్సులు.. ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం



**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ పరిధితో పాటు రూరల్ ఏరియాలో 28 బార్లకు జూన్ 13న ఎక్సైజ్‌కమిషనర్ హరికిరణ్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా తీశారు. నార్సింగిలోని ది అడ్రస్ కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రేటర్‌లో 24 బార్లకు మొత్తం 3,525 దరఖాస్తులు రాగా, కమిషనర్ డ్రా బాక్స్ లోని కాయిన్స్ తీసి జాయింట్

వివరాలు 2లో..

## నా తండ్రి ఇలాగే మరణించారు.. వారి బాధను అర్థం చేసుకోగలను

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష
- దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- హెూంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:**"నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను

వివరాలు 2లో..

## బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుంది

- ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు.. రేవంత్ రెడ్డి, కేంద్రంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ముందుకెళుతుంటే తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుందని విమర్శ
- రాష్ట్ర ప్రయోజనాల కంటే కేసులపైనే ప్రభుత్వానికి ధ్యాస అని ఆరోపణ
- నిధులు, నదుల విషయంలో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**కృష్ణా నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోవ డానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగ పడిందో, అదే విధంగా గోదావరి జలాలను తరలిం చుకోవడానికి బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడు తుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో గోదావరి–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి

వివరాలు 2లో..

# హైటెక్స్ వేదికగా గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

### ఉత్తమ నటుడు అల్లు అర్జున్.. సీఎం రేవంత్ చేతుల మీదుగా అవార్డు

- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ
- హైదరాబాద్ హైటెక్స్‌లో వైభవంగా తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి చేతుల మీదుగా అవార్డుల అందజేత
- 'పుష్ప-2' చిత్రానికి ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌కు పురస్కారం
- ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి)
- ఉత్తమ హిస్టారికల్ ఫిల్మ్‌గా 'రజాకార్', ఉత్తమ తొలి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు'




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరై, చలనచిత్ర రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు కళాకారులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందజేశారు. ప్రముఖ నటుడు అల్లు అర్జున్ 'పుష్ప-2' సినిమాలో కనబరిచిన అద్భుతమైన నటనకు గాను ఉత్తమ నటుడిగా తెలంగాణ ప్రభుత్వ గద్దర్ అవార్డును అందుకున్నారు. ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించిన విషయం తెలిసిందే. ఈ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన స్వీకరించారు. ఈ వేడుకలో పలు విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. 2024 సంవత్సరానికి గాను 'కల్కి' చిత్రానికి దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. చారిత్రక కథాంశంతో తెరకెక్కిన 'రజాకార్' చిత్రం ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా నిలవగా, 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తొలి చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 'కాంతారావు ఫిల్మ్ అవార్డు'ను విజయ దేవరకొండ, 'బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు'ను సుకుమార్, 'రఘుపతి వెంకయ్య

వివరాలు 2లో..

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం

- పదేళ్ల తర్వాత ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం: మంత్రి పొన్నం
- రూ. 5 లక్షల ప్రభుత్వ సాయం.. అవసరమైతే మహిళా సంఘాల నుంచి అదనంగా లక్ష రుణం
- 400 నుంచి 600 చదరపు అడుగుల్లో ఇల్లు కట్టుకోవాలన్న మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త తెలిపారు. ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వివరిస్తూ ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు.

వివరాలు 2లో..



## ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు

### అమాంతం పెరిగిన ముడి చమురు ధరలు, భారత్‌పై ప్రభావమెంత?

- ఇరాన్ అణుకేంద్రాలపై ఇజ్రాయెల్ మెరుపుదాడులతో చమురు మార్కెట్లలో ప్రకంపనలు
- ఐదు నెలల గరిష్ఠానికి చేరిన ముడిచమురు ధర.. బ్యారెల్ 78 డాలర్లు
- టెల్ అవీవ్‌పై ఇరాన్ వైమానిక దాడులతో మరింత పెరిగిన ఉద్రిక్తతలు

వివరాలు 2లో..



## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!




- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారం
- మున్సిపల్ ఆఫీస్ నుంచి గాంధీనగర్‌కు స్వయంగా చెత్త వాహనం డ్రైవింగ్
- ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పన
- పారిశుద్ధ్య కార్మికుల పనితీరును నేరుగా పరిశీలించిన ఎమ్మెల్యే

**హైదరాబాద్ పెన్ పవర్:**నల్గొండ జిల్లా మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడిగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశగా ఆయన ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం మున్సిపల్

వివరాలు 2లో..

## సవాళ్లు కాదు, ఏసీబీ ముందుకు రా

### కేటీఆర్‌కు ఆది శ్రీనివాస్ సవాల్

- ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు భయం పట్టుకుందన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- సీఎంకు సవాళ్లు విసరడం మానుకుని, ఏసీబీ విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు సూచన
- గతంలో డ్రగ్స్ టెస్టుకు రమ్మంటే కేటీఆర్ పారిపోయారని ఆరోపణ
- కేటీఆర్ బూతు మాటలను ప్రజలు చూస్తున్నారన్న ఆది శ్రీనివాస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫార్ములా–ఈ కార్ రేస్ కేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు భయం పట్టుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దమ్ముంటే ముఖ్యమంత్రికి సవాళ్లు విసరడం మానేసి, ఏసీబీ విచారణకు హాజరై వాస్తవాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

వివరాలు 2లో..



## విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

### మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

- అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు
- పౌర విమానయాన శాఖకు రామ్మోహన్ నాయుడు తగరని పాల్ అభిప్రాయం
- మంత్రి ఉత్సాహవంతుడే అయినా, అనుభవం, పరిణతి లేవని వ్యాఖ్య
- సున్నితమైన, సాంకేతిక శాఖ నిర్వహణ కష్టమని పేర్కొన్న పాల్
- ఆ శాఖను రామ్మోహన్ నుంచి వెనక్కి తీసుకోవాలని ప్రధాని మోదీకి సూచన



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజధాని ఏంటంటే?

వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు.

**అదే ప్రధాన కారణమయితే...**

అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట.

**వేల కోట్లు పోసి...**

రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది.

**మం నలభై వేల ఎకరాలను...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు చెత్త సేకరణ వాహనాన్ని ఆయనే స్వయంగా నడుపుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాలినడకన ఇంటింటికీ తిరుగుతూ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను స్థానికులకు తెలియజేశారు. ప్రజల నుంచి చెత్తను సేకరించారు. అంతకుముందు, పారిశుద్ధ్య కార్మికులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు వారి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హె చ్చరించారు. మిర్యాలగూడను ఒక పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం

- మొదటి పేజీ తరువాయి

"ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా అందించడంతో పాటు విడతల వారీగా రూ. 5 లక్షలు అందజేస్తున్నాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఉండాలని ఆయన సూచించారు. లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం ఇప్పించే ఏర్పాటు కూడా ప్రభుత్వం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. "పది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, ఇప్పుడు ప్రజా పాలన ప్రభుత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయి. ఎలాంటి ఆటంకాలు లేకుండా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి" అని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులందరికీ ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సవాళ్లు కాదు, ఏసీబీ ముందుకు రా

- మొదటి పేజీ తరువాయి

ఫార్ములా–ఈ కార్ రేస్ నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ నోటీసులు అందుకున్న కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధమా అంటూ సవాల్ విసిరిన విషయం తెలిసిందే. ఈ సవాల్‌పై ఆది శ్రీనివాస్ తాజాగా ఒక వీడియో ప్రకటన ద్వారా స్పందించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "సవాళ్లు విసిరి వెనక్కి వెళ్లిపోయే సంస్కృతి బీఆర్ఎస్ నేతలది. గతంలో డ్రగ్స్ టెస్టుకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరితే పారిపోయింది ఎవరు? మీరా గొప్పలు చెప్పేది?" అని ప్రశ్నించారు. తెలంగాణను గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాటలు చెప్పడం కాదని, ఏసీబీ ముందు హాజరై విచారణకు సహకరించాలని కేటీఆర్‌కు సూచించారు. కేటీఆర్ ఉపయోగిస్తున్న భాషపై కూడా ఆది శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "కేటీఆర్ నోటి నుంచి వస్తున్న బూతు

మాటలను తెలంగాణ సమాజం అంతా గమనిస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా కేటీఆర్‌కు శిక్ష తప్పదని ఆది శ్రీనివాస్ జోస్యం చెప్పారు. ఫార్ములా–ఈ కేసులో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు కేటీఆర్ విచారణను ఎదుర్కోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుంది

- మొదటి పేజీ తరువాయి

ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని హరీశ్ రావు విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, కేటీఆర్‌పై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో లేదని ఆయన అన్నారు.

**కేంద్రం తీరుపై విమర్శలు**

కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా హరీశ్ రావు తప్పుపట్టారు. "గత రెండు కేంద్ర బడ్జెట్లను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారుతుంటే, తెలంగాణకు మాత్రం గుండు సున్నా దక్కింది. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే అన్నట్లుగా ఢిల్లీ పాలకుల తీరు ఉంది" అని ఆయన అన్నారు. నిధుల కేటాయింపుల్లో, నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి మరీ సహకరిస్తోందని, తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం 2008లో చంద్రబాబు పోరాటం చేశారని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఏకంగా 200 టీఎంసీల నీటితో ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంతటి పోరాటం చేయాలో ఆలోచించాలని హరీశ్ రావు అన్నారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి–బనకచర్లను అడ్డుకోండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. మీరు ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీనే పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ
# పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

**సైప్రస్ పర్యటన**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

**కెనడాలో జీ–7 సదస్సు**

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ–7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ–7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)–ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**చారిత్రక క్రొయేషియా పర్యటన**

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు.

క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్–క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. కీలకమైన పశ్చిమాసియా ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళనలతో, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర శనివారం బ్యారెల్‌కు 6 డాలర్లకు పైగా పెరిగి, ఐదు నెలల గరిష్ఠ స్థాయి 78 డాలర్లకు చేరింది. ఇరాన్ కూడా టెల్ అవీవ్‌పై దాడులకు దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాల వల్ల ఇంధన వ్యయాలు పెరిగి, రవాణా ఖర్చులు కూడా అధికమవుతాయి. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న భయాలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ విశ్లేషకుల ప్రకారం, ఈ దాడులు సమీప భవిష్యత్తులో చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దోహదపడినప్పటికీ, చమురు ఎగుమతులపై ప్రత్యక్ష ప్రభావం పడితే తప్ప ఈ ధరల ఒత్తిడి నిలకడగా ఉండకపోవచ్చు. "గతంలో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నప్పుడు కూడా ధరలు పెరిగాయి, కానీ పరిస్థితి అదుపులోకి వచ్చి, చమురు సరఫరాపై ప్రభావం లేదని తేలగానే తగ్గాయి" అని ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ స్వల్పకాలిక చమురు విశ్లేషణ విభాగం హెడ్ రిచర్డ్ జోస్విక్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. భారత్ నేరుగా ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోకపోయినప్పటికీ, తన అవసరాల్లో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇరాన్, అరేబియా ద్వీపకల్పం మధ్య ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్, ప్రపంచ ఎల్ఎన్‌జి వాణిజ్యంలో దాదాపు 20 శాతం, గణనీయమైన ముడి చమురు ఎగుమతులకు కీలక మార్గం. ఈ మార్గంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే, భారత్‌కు ప్రధాన సరఫరాదారులైన ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచి చమురు రవాణాకు ఆటంకం కలగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇది భారత ఎగుమతులపై కూడా సమయం, వ్యయాల పరంగా ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో ఈ కీలక

మార్గాన్ని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించిన సందర్భాలున్నాయి. అయితే, ఒపెక్ ప్లస్ దేశాలు జూలైలో ఊహించిన దానికంటే అధిక ఉత్పత్తి పెంపును ప్రకటించడంతో, ప్రాథమికంగా చమురు మార్కెట్లు బాగానే సరఫరా అవుతున్నాయని, ఇరాన్ సరఫరా కోతలను కూడా సర్దుబాటు చేయవచ్చని ఎంకే గ్లోబల్ అనే ఆర్థిక సేవల సంస్థ నివేదిక పేర్కొంది. ప్రస్తుతానికి, మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి.

### కొత్త బార్లకు లైసెన్సులు..
## ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం

కమిషనర్ కేఏబీ శాస్త్రికి ఇచ్చారు. ఆయన నంబర్లను వెల్లడించారు. కొత్త బార్లకు లైసెన్స్ వల్ల ప్రభుత్వానికి రూ. 36.68 కోట్ల ఆదాయం వచ్చింది. జిల్లాలోని నాలుగు పబ్ లకు 148 దరఖాస్తులు వచ్చాయి. దీంతో మొత్తం3525 దరఖాస్తులు వచ్చాయి. రంగారెడ్డి జిల్లాలో అత్యంత తీవ్రమైన పోటీ నెలకొంది. సరూర్‌నగర్‌లో సింగిల్ బార్ లైసెన్స్‌కు 57 దరఖాస్తులు వచ్చాయి. డ్రాలో పేర్లు వచ్చిన వారికి అలాట్మెంట్ లెటర్లను అందజేశారు. 90 రోజుల్లో ప్రాసెస్?పూర్తి చేసి బార్లు నడిపించుకోవాలని కమిషనర్?సూచించారు. ఈ గడువు పాటించకపోతే లైసెన్సులు రద్దు చేస్తామని ఎక్సైజ్ శాఖ తెలిపింది.

# విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు. పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు.

విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

# నా తండ్రి ఇలాగే మరణించారు.. వారి బాధను అర్థం చేసుకోగలను

- మొదటి పేజీ తరువాయి

పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు. శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# హైటెక్స్ వేదికగా గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

- మొదటి పేజీ తరువాయి

అవార్డు'ను యండమూరి వీరేంద్రనాథ్, 'నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు'ను అట్లూరి పూర్ణ చంద్రరావు, 'పైడి జైరాజ్ అవార్డు'ను మణిరత్నం అందుకున్నారు.

**గద్దర్ ఫిల్మ్ అవార్డుల వేడుకకు హాజరైన సినీ ప్రముఖులు వీళ్లే**

గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. హైదరాబాద్ లోని హైటెక్స్?లో వేదికగా జరుగుతోన్న ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎఫ్?డీసీ ఛైర్మన్ దిల్ రాజ్, ఎఫ్?డీసీ ఎండీ హరీశ్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా తరలివచ్చారు. హీరోలు అల్లు అర్జున్, బాలకృష్ణ, విజయ్ దేవరకొండ, నిర్మాతలు దిల్ రాజ్, అల్లు అరవింద్, సీనియర్ హీరోయిన్స్ సుహాసినీ, జయసుధ, సింగర్ సునీత, దర్శకులు రాజమౌళి, సుకుమార్, మురళీ మోహన్, కీరవాణి, సింగర్ రేవంత్ తదితరులు హాజరయ్యారు. ఈ వేడుక ప్రారంభమైన కొద్ది సేపటికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి, హీరో అల్లు అర్జున్ హాగ్ చేసుకోవడం ఈ కార్యక్రమంలో స్పెషల్ అట్రాక్షన్?గా నిలిచింది. తమన్ మ్యూజిక్ షో, స్పెషల్ డాన్స్?లు ఆకట్టుకున్నాయి. 2014 నుంచి 2024 వరకు మొత్తం 30 సినిమాలకు ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నంది అవార్డులు ఇవ్వగా 2014 నుంచి ఆ ప్రక్రియ ఆగిపోయింది. మళ్లీ 10 ఏండ్ల తర్వాత ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందిస్తోంది. 2014 నుంచి 2024 వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన సినిమాలకు, నటులు, దర్శకులు, టెక్నిషియన్లకు ప్రభుత్వం అవార్డులను ప్రదానం చేసింది.

# క్రైస్తవుల భారీ ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:** : హైదరాబాద్ ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో క్రీస్తు రెండవ రాకపై ప్రజలలో అవగాహణ కల్పించడం కోసం సికింద్రాబాద్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండిపెండెంట్ చర్చిస్ యూనియన్ చీఫ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ విల్సన్ సింహం హాజరై రిబ్బన్ కట్ చేయగా, గౌరవ అతిథులుగా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, సీఎస్ఐ మెదక్ డయోసీస్ వైస్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ బీ విన్సెంట్ జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ సందర్భంగా ట్రంపెట్ ఫెస్టివల్ ఫెలోషిప్ అద్యక్షుడు సెల్విన్ రాజ్ మాట్లాడుతూ యేసు రెండవ రాకను గురించి ముఖ్యంగా క్రైస్తవులు తెలుసుకోవలసిన అవసరమెతైనా ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం జూన్ రెండవ శనివారం ఈ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ర్యాలీ వెస్లీ కళాశాల నుండి ప్రకాష్ నగర్ పెండర్ గాస్ట్ రోడ్డు చివరి వరకు వెళ్లి తిరిగి రావడం జరిగిందని, ర్యాలీలో బిషప్ తోపాటు పలువురు క్రైస్తవ ప్రముఖులు, పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు పాల్గొన్నారని వెల్లడించారు..

# జాతీయ రహదారిపై బోల్తాపడ్డ మామిడిపండ్ల లారీ

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం తిమ్మాపూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఉదయం మామిడిపండ్ల లారీ బోల్తా పడింది. కర్ణాటక నుండి ఢిల్లీ వెళుతున్న లారీ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో అందులోని మామిడిపండ్లు రహదారిపై చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్కు గాయాలయ్యాయి. లారీ బోల్తాపడిందని తెలియగానే, ప్రజలు రోడ్డుపై పడిన మామిడిపండ్లను ఏరుకోవడం ప్రారంభించారు. చేతికి దొరికినన్ని పండ్లను సంచుల్లో, బుట్టల్లో నింపుకుని తీసుకెళ్లారు. కనీసం తిమ్మాపూర్ నుండి కొత్తూరు వరకు ట్రాఫిక్ జాం ఏర్పడింది.

# తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుంది



**హైదరాబాద్ పెన్ పవర్:**
తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుందని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పాఠశాలలు తెరచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లికివందనం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ. 10 వేల కోట్ల లబ్ది ఓ రికార్డు అని అన్నారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైసిపిలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటి దాకా వైసిపి సైకోలు మహిళలను కించపరిచారని, ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండడం చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగులు, బొమ్మల పిచ్చితో గత పాలకులు విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** గొల్ల కురుమలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గొల్ల కురుమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ దాదాపు తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలు 28 లక్షల జనాభా ఉన్నారని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత వాటా దక్కాలన్నారు. మంత్రి పదవితో పాటు రెండు ఎమ్మెల్సీ స్థానాలను కేటాయించాలన్నారు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. పార్టీ అంతర్గత పదవులలో కూడ గొల్ల కురుమలకు స్థానం కల్పించాలన్నారు..

# ప్రజా సమస్యలు వినకపోతే పల్లె బాట కార్యక్రమం ఎందుకు ?

### అత్తా కోడళ్లపై తిరగబడుతున్న పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు

**హైదరాబాద్ పెన్ పవర్:** పాలకుర్తి నియోజకవర్గంలో ఏ ఊరికి వెళ్ళినా అత్త ఝాన్సీ రెడ్డి, కోడలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలకు నిరసన సెగ తగులుతోంది. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం మెత్యతండా గ్రామంలో పల్లె బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి పాల్గోన్నారు. తాగునీటి సమస్య ఉందని, విద్యుత్ అంతరాయం ఉందని, ప్రభుత్వ పథకాల మంజూరులో ఆమె అనుచరులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఝాన్సీ రెడ్డిని గ్రామస్తులు నిలదీసారు. దీంతో అక్కడే ఉంటే దాడి చేసే ప్రమాదం ఉందని భయపడి సైరన్ వేసుకొని ఝాన్సీ రెడ్డి వెళ్లిపోయారు. ప్రజా సమస్యలు విననప్పుడు, ప్రజల కష్టాలపై స్పందించినప్పుడు పల్లె బాట కార్యక్రమం ఎందుకు నిర్వహించారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## యాభై వేలు ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** తాండూరు మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన మ్యాతరి లక్ష్మి, భర్త మ్యాతరి రాములు, మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల కోసం 50 వేల వరకు డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని గ్రామ మాజీ సర్పంచ్ భర్త అడిగినట్టు తెలిపారు. తమ ఇల్లు కూలిపోయి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు గ్రామ ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. లంచాలు ఇచ్చే స్తోమత తమకు లేదని తెలిపిన కూడా తమకు ఇల్లు రానట్టు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని చంద్రమంచ గ్రామానికి చెందిన మ్యాటర్ లక్ష్మి కోరింది. తమకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను వేడుకుంటుంది

# తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే..

### ప్రజల్ని మోసం చేసినవారిని వదిలిపెట్టేది లేదు : ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్ పెన్ పవర్:** తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమేనని ప్రజల్ని మోసం చేసినవారిని వదిలి పెట్టేది లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ హెచ్చరించారు.శని వారం పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పూర్తయినట్టు ఇటీవల పత్రికల ద్వారా వార్తలు వచ్చాయి. కమిషన్ కాలపరిమితి పొడిగింపుల అనంతరం తుది విచారణ పూర్తయిందని, నివేదిక త్వరలో ప్రభుత్వానికి అందించబోతున్నట్టు ప్రకటించారు. ఈ తుది విచారణలో పాల్గొన్న వారంతా "క్యాబినెట్ నిర్ణయమే" అంటుండటం గమనార్హం. సాంకేతిక విషయాలు తమకు తెలియవని, నిపుణుల సూచనల ప్రకారమే జరిగిందని పేర్కొన్నారు. ఇది పూర్తిగా క్యాబినెట్ ఉపసంఘం తీసుకున్న నిర్ణయం ఆధారంగా జరిగిందన్న వాదన వల్ల తప్పిదానికి బాధ్యత ఎవరిదన్నది ప్రజలకు స్పష్టంగా తెలియకుండానే మిగిలిపోతోంది.మధ్య మధ్యలో సిడబ్ల్యూసీ పేరు ఎత్తుతూ తప్పించుకోవడానికి కబుర్లు చెప్పినట్టు కనిపిస్తోందన్నారు. చేసిన తప్పును అంగీకరించి ప్రజల ముందు బహిరంగంగా నివేదించి ఉంటే నైతికత కలిగిన నాయకత్వంగా గుర్తింపు పొందేది. కానీ "అనారోగ్యం" అనే కారణంతో బహిరంగ విచారణకు రావడం మానుకుంటూ, ఏకాంతంగా మాట్లాడతాను అని చెప్పిన తీరు ప్రజల్లో అనుమానాలకే దారి తీస్తోంది. ఈ దశలో అసలు ఎవరు ఏం చెప్పాలనుకుంటున్నారు? ఏమి దాచాలనుకుంటున్నారు?కాళేశ్వరం పనులు ప్రారంభమైనప్పటి నుంచే సిఏజి వార్షిక నివేదికల ద్వారా ఈ ప్రాజెక్టు ఫీజబుల్ కాదని, వ్యయప్రయోజన సంబంధం లేదు అని అన్నారు. కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించారని స్పష్టంగా పేర్కొంటూ వచ్చింది. అయినా ప్రభుత్వం చెల్లింపులు కొనసాగించడమే కాక, అక్రమాలకు ఆస్కారం కలిగింది. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (%ఖూజ%) కూడా ప్రతి సంవత్సరం ఈ ప్రాజెక్టులో జరిగిన తప్పులను, అవకతవకలను ఎత్తిచూపింది. అయినా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కసారి కూడా చర్యలు తీసుకోవడం గానీ, లోపాలు సరిచూడడం గానీ జరగలేదు.ప్రతిదానికీ "క్యాబినెట్ నిర్ణయం" అన్నదే నడుస్తోంది. అంటే మేము ఒక్కరే దోచుకోలేదు, క్యాబినెట్ మొత్తమే దోచుకుందన్న అర్థమా? కాళేశ్వరం కాలువలు కొట్టుకుపోయినట్టు వార్తలు నిజమా కాదా? కాలువలు కుంగిపోయిన మాట వాస్తవమా కాదా? బ్యారేజ్‌కి బీటలు పడటం జరిగిందే కదా? అని ప్రభాకర్ ప్రశ్నించారు.ఇవన్నీ దేశం మొత్తానికి తెలిసిన విషయాలే. దీని గురించి ముఖ్యమంత్రి నోరు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది.తమ్మిడి హట్టికి బదులుగా మేడిగడ్డ ఎంపిక చేయడమే ముమ్మాటికి రాజకీయ నిర్ణయమే. కాంగ్రెస్ ప్రభుత్వం తమ్మిడి హట్టికి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించింది. అనంతరం వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం టెండర్లను మార్చకుండా అదే సంస్థలకు మేడిగడ్డ అప్పగించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో ఇప్పటికీ వివరణ రావాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో లేదా ఏ రాష్ట్రంలో అయినా ఇన్నిసార్లు అంచనాలు పెరిగిన ప్రాజెక్ట్‌ను చూసిన దాఖలాలు లేవు. సాధారణంగా ప్రాజెక్టుల ఖర్చు ఎస్కలేషన్ కొన్ని కారణాల వల్ల జరిగితే అది సహజం. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అంచనాలు డబుల్, ట్రిపుల్‌గా మారిపోయాయి. ఈ విషయంలో పీసీ ఘోష్ సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అంతేకాదు, టెండర్లు పిలవకుండానే అప్పగించడమో, సిఏజీ స్పష్టంగా "%ఖఅనబవ ఞుజశీబత్ శీ ఫ్త్రవ ఎశీత్‌తీుఖ్శీతీ%" అన్న అంశాన్ని ఎత్తిచూపడమో.. ఇవన్నీ అప్పట్లోనే ఆపి, ముఖ్యమంత్రి స్పందించి ఉండాల్సింది. కానీ అప్పుడు స్పందించకపోవడం పెద్ద తప్పిదం.ఇప్పుడు పీసీ ఘోష్ విచారణ ఒక స్కూల్ లో వైవా పరీక్షలా మారింది. ముందుగా ఎవర్ని ఏమి అడుగుతున్నారో చూసి, మూడో వ్యక్తి ప్రిపేర్ అయ్యేలా తయారయ్యే పరిస్థితి కనిపిస్తోందన్నారు.. కనీసం పాస్ మార్కులు కాకపోయినా డీటైన్ కాకూడదనే ప్రయత్నంగా మారింది. అందుకే ఈ విచారణలో పీసీ ఘోష్ రకరకాల కథనాలు చెబుతూ, అన్నీ "క్యాబినెట్ నిర్ణయం" కింద తీసుకురావడం ఆశ్చర్యంగా ఉందన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిన తర్వాత, కాలువలు కొట్టుకుపోయిన తర్వాత, మోటార్లు మొరాయించిన తర్వాత, బ్యారేజ్‌కు బీటలు వారిన తర్వాత నీరు నిల్వ ఉంచలేమన్న విషయమే ప్రధానంగా చర్చకు వచ్చింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ఈ సమస్యను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి నివేదించారు. ప్రతి రాష్ట్రంలో స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ అప్పటి ప్రభుత్వ కాలంలో, ఈ మేడిగడ్డ గాని, అన్నారం గాని, సుందిల్ల గాని ప్రాజెక్టులకు సంబంధించి, స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి ఒకసారి కూడా విషయాలను తెలియజేయలేదు. వీటి పరిశీలన కోసం విజిట్ చేయాలని కూడా ప్రయత్నించలేదు. అంతా నా వల్లే... పారుతున్న నీళ్లు, పండుతున్న పంట, వస్తున్న దిగుబడి అన్నట్టుగా అప్పటి ముఖ్యమంత్రి చెప్పడం విచారకరమన్నారు..భారతీయ జనతా పార్టీ మొదటి నుండి ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకువస్తూ వచ్చింది. కాళేశ్వరం లో జరిగిన అక్రమాలకు సంబంధించి సీబీఐని విచారణకు చేరవేయాలని మా పార్టీ తరఫున అనేకసార్లు కోరాం. ఈడీ రంగప్రవేశం చేయాలని డిమాండ్ చేశాం. ప్రాజెక్టు లో జరిగిన అవినీతిని తేల్చడానికి ఇది అత్యవసరమైన చర్య. అయినా ఇప్పుడు తుది నివేదిక ఏమి ఇస్తుందో చూడాలి. కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం కాళేశ్వరాన్ని ఏటీఎంగా వాడుకున్న నాయకులనూ, పార్టీలనూ, అప్పటి ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదన్న విషయాన్ని చాలా స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకువస్తున్నది. మరోవైపు ఏసిబి తన పని తాను చేసుకుంటూ పోతోంది. ఒక్కొక్క అధికారి ఇళ్లల్లో సెర్చ్ చేస్తే, సాధారణ స్థాయిలో కాకుండా, భారీగా అవినీతి, ఆస్తులు, వివరాలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇరిగేషన్ ఇంజినీర్ల అవినీతిని ఏసిబి వెలుగులోకి తీసుకొస్తోంది. అప్పటి ప్రభుత్వాధినేతల అవినీతిని కూడా బయటపెట్టాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు. మేము కోరినట్లు సీబీఐ, ఈడీ రంగప్రవేశం చేయాలన్న డిమాండ్‌ను మరోసారి గుర్తు చేస్తున్నాం.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ప్రతి రోజు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి జరిగే సిడబ్ల్యూసీ మీటింగ్, బహిరంగ సభ, పార్టీ కార్యక్రమాల్లో ఒకచేత రాజ్యాంగ పుస్తకం పట్టుకుని "మేము రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఉన్నాం" అని చెప్పడం చూస్తున్నాం. తాజాగా ప్రతీ రాష్ట్రంలో రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని కేంద్రం మార్గదర్శక సూత్రాలు పంపించినా, దేశంలోని చాలా రాష్ట్రాలు అమలు చేస్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 18 నెలలుగా గ్రామాల్లో పాలన నిలిపివేసింది. నగరాలు మురికి కూపాల్లా మారాయి.

కేంద్రం నిధులు అందించకపోతే సాధారణ కార్యకలాపాలు కూడా ఆగిపోతున్నాయి. ఆర్థిక సంఘం ఎన్నికలు నిర్వహించిన రాష్ట్రాలకే భవిష్యత్‌లో నిధులు విడుదల చేస్తామని చెప్పినప్పటికీ, ఈ ప్రభుత్వం మాత్రం స్పందించలేదన్నారు.. ఎన్నికలు వస్తున్నాయ్ అంటూ మాటలతో మోసం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పి, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసారు..తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలతో అధికారంలోకి వచ్చామనే నమ్మకంతో కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చి ఎన్నికల్లో గెలవాలని చేస్తు కుట్రను చూస్తున్నాం. ప్రజలు మరోసారి మోసపోయే స్థితిలో లేరు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లోనే వీరిని ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో సీఏజీ, పిఏసీ, నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ అథారిటీలు ఇచ్చిన నివేదికల్ని కమిషన్ తీసుకున్నదా లేదా అన్నది చూస్తాం. దోషుల్ని కాపాడుతారో, పట్టుకుంటారో తేలుతుంది. కాని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో దోచుకున్నవాళ్లను వదిలిపెట్టబోమని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తోందన్నారు.

# ఇంకా కీలక శాఖలకు సీఎం దగ్గరే...



**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రాంతీయ పార్టీలకు ఆయా రాష్ట్రాల రాజధానులలో కార్యాలయాలు ఉంటాయి. ప్రాంతీయ పార్టీలో వ్యక్తిస్వామ్యం నడుస్తుంది కాబట్టి.. ఆయన చెప్పినట్టుగానే పదవుల కేటాయింపు జరిగిపోతుంది. ఇది మనదేశంలో అత్యంత సర్వసాధారణమైన విషయం. అదే జాతీయ పార్టీ అయితే ఢిల్లీలో కార్యాలయాలు ఉంటాయి.. చాలామంది పెత్తనాలు సాగుతూ ఉంటాయి కాబట్టి.. ప్రతి విషయంలోనూ మంతనాలు జరుగుతూ ఉంటాయి.జాతీయ పార్టీలో నాయకులు ఒక్కో తీరుగా ఉంటారు. అందరిని సమన్వయం చేసుకొని.. అందరిని మచ్చిక చేసుకొన్న తర్వాతే పదవులు లభిస్తాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఈ సంస్కృతి ఎప్పటి నుంచో ఉంది. అందువల్లే ఆ పార్టీలో ఏదైనా సాధ్యమే అనే నానుడి కూడా పుట్టింది. ముఖ్యమంత్రిలను కీలుబొమ్మలు లాగా మార్చి.. వారితో ఆటలాడించే పార్టీగా కాంగ్రెస్ కు జాతీయ రాజకీయాలలో మంచి పేరే ఉంది. అక్కడ దాకా ఎందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రులను మార్చి కాంగ్రెస్ పార్టీ తన పేరును మరొకసారి సార్థకం చేసుకుంది. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత రోశయ్యను ముఖ్యమంత్రిని చేసింది. ఆ తర్వాత కొద్ది రోజులకు రోశయ్యను పక్కనపెట్టి కిరణ్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. బహుశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన రికార్డు కిరణ్ కుమార్ రెడ్డి సొంతం చేసుకున్నారు.. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం తెలుగు రాష్ట్రం విడిపోయింది.. రెండు ముక్కలైంది. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితి అధికారాన్ని అనుభవించింది. ఇక ఆంధ్రప్రదేశ్లో ఒకసారి టిడిపి.. మరొకసారి వైసిపి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారాన్ని దక్కించుకుందితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకుంది. రెండవ ఏడాదిలోకి అడుగు పెట్టింది. ఇటీవల మంత్రివర్గ విస్తరణ కూడా చేపట్టింది. అందులో ముగ్గురికి మంత్రి పదవులు లభించాయి. వారంతా కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే. ఈ క్రమంలో వారికి కేటాయించిన శాఖల విషయంలో అనేక మతలబు జరిగింది. కనుక సందర్భంలో ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ శాఖను తనకు కావాలని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి కోరినట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై ఢిల్లీలో భారీ స్థాయిలో మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన తర్వాత ఒక్కసారిగా సీన్ మారిపోయిందని.. తన వద్ద ఉన్న కార్మిక శాఖ, ఎస్సీ , ఎస్టీ, దివ్యాంగులు, పశుసంవర్ధక శాఖలను మాత్రమే ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నట్టు తెలుస్తోంది. తన వద్ద ఉన్న విద్య, హెూం, మున్సిపల్ శాఖలను ఇవ్వడానికి ఒప్పుకోనట్లు తెలుస్తోంది. వాస్తవానికి తన వద్ద ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని హస్తినలో విలేకరులతో జరిగిన చిట్ చాట్ లో రేవంత్ రెడ్డి వెల్లడించారు. దీంతో తమకు కీలక శాఖలు దక్కుతాయని.. కొత్తగా ఏర్పడిన మంత్రులు భావించారు. కానీ అది అంత సులభం కాదని రేవంత్ రెడ్డి నిరూపించారు. కాకపోతే అధిష్టానం అనుమతి తీసుకుని తనకు అనుకూలంగా వ్యవహారాల సాగేలా రేవంత్ పావులు కదిపారు. దీంతో కొత్తగా ఏర్పడిన మంత్రులకు నామమాత్రంగా శాఖలు దక్కాయి. మంత్రి పదవవైతే దక్కింది చాలు.. శాఖల సంగతి తర్వాత అన్నట్టుగా.. ఆ మంత్రుల శైలి ఉన్నట్టు తెలుస్తోంది.

# రాజీతో కేసుల పరిష్కారం

**హైదరాబాద్ పెన్ పవర్:** లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా కేసుల పరిష్కారానికి సులువైన మార్గం లభిస్తుందని చేవెళ్ళ జూనియర్ సివిల్ – జడ్జ్ దశరథ రామయ్య తెలిపారు.
ఈ సందర్భంగా శనివారం చేవెళ్ల కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. పెండింగ్లో ఉన్న పలు కేసులు ఇరువురి రాజీతో పరిష్కరించబడ్డాయి. చేవెళ్ళ జూనియర్ సివిల్ జడ్జ్ దశరథ రామయ్య, జడ్జ్ శ్యామ్ కుమార్, రిటైర్డ్ జడ్జ లక్ష్మణ్ మాట్లాడుతూ... లోక్ అదాలత్తో విలువైన కోర్టు సమయం వృథా కాకుండా ఇరు వర్గాల వారు రాజీ పడడంతో సులువుగా కేసుల పరిష్కారం జరుగుతుందన్నారు.
ప్రతి ఒక్కరూ క్షణికావేశంలో చేసిన తప్పులను తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు.
కార్యక్రమంలో సివిల్ జడ్జ్ శ్యామ్ కుమార్, రిటైర్డ్ జడ్జి లక్ష్మణ్,
చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు చేవెళ్ళ సీఐ భూపాల్ శ్రీధర్ రెడ్డి ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ చంద్రనాయక్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ ఆర్టీసీ బస్ ఢీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖమ్మం జిల్లాకామేపల్లి మండలం మర్రిగూడెం సమీపంలో ఆర్టీసీ బస్సు... సిమెంట్ యాష్ లారీ ఢీకొనడంతో ఇరువురు డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్ లోని ప్రయాణికులకు గాయాలైనాయి. వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ఇల్లందు మీదుగా కోదాడ వెళుతున్న లారీని ఖమ్మం నుండి ఇల్లందు వస్తున్న ఆర్టీసీబస్ ఢీకొట్టింది. లారీ ముందు ఉన్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి ఆర్టీసీ బస్ ను ఢీ కొట్టాడు. లారీ డ్రైవర్, బస్ డ్రైవర్ లు ఇద్దరు క్యాబిన్ లో ఇరుక్కున్నారు. అతికష్టం మీద డ్రైవర్ల ను బయటకు తీసి చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు. బస్ లో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈప్రమాదంతో ఇరువైపులా నిలిచిపోయిన వాహనాలు ట్రాఫిక్ ని పోలీసులు క్రమబద్ధీకరించారు.

# సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి: మీనాక్షి నటరాజన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర తరువాతే పదవుల పంపకంపై ముందుడగు వేసింది. తొలుత ఆశావాహులైన కొందరు నేతలకు నామినేటెట్పోస్టులను పార్టీ కట్టబెట్టింది.
కొద్దిరోజుల కిందటే పీసీసీ కార్యవర్గాన్ని అధినాయకత్వం ప్రకటిచింది. కొత్తగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి ముగ్గురికి క్యాబినెట్‌లో అవకాశం కల్పించింది. తాజాగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించారు. దీంతోనే శుక్రవారం గాంధీ భవన్‌లో డీసీసీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో జూమ్ మీటింగ్నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్డీసీసీ అధ్యక్షులు, పరిశీలకుల ద్వారా పలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామ పంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోందన్న విషయాన్ని మీనాక్షి దృష్టికి తెచ్చారు.



**స్థానిక సంస్థల తర్వాతే మండల కాంగ్రెస్ పార్టీ.**
అయితే, గ్రామాల్లో పార్టీ పదవులపైనే ఆశలు పెట్టుకున్న నేతలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం అవుతున్నారు. ఇలాంటి తరుణంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వ నియమకాలు చేపడితే ఎలా ఉండనుందని మీనాక్షి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను అడిగినట్టు తెలిసింది. ఒకవేళ ఇప్పటికిప్పుడు మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వాన్ని ప్రకటిస్తే.. పదవులు దక్కని వారితో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదమే ఎక్కువ ఉన్నదని అధినాయకత్వం ఒక ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే, పదవులు దక్కని వారు వేరేతర పార్టీలో వెళ్లిపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్పార్టీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశముందని మీనాక్షి నటరాజన్భావించినట్టు సమాచారం. దీంతోనే ఆమె మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకుండా.. స్థానిక సంస్థల తర్వాతే చేపట్టడమే బెటర్అని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులతో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీనికి అందరూ ఏకీభవించడంతో మండల కాంగ్రెస్పార్టీ నియమకాలు జోలికి వెళ్లవదవ్దని డిసైడ్అయిందని ఆ పార్టీ వర్గీయుల సమాచారం.

**2017 నుంచి సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి.**
ఇదిలాఉంటే.. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్పార్టీల కొనసాగుతూ సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు జాబితా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను మీనాక్షి నటరాజన్కోరారు. వాస్తవానికి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను ఏర్పాటు చేసిన అధిష్టానం మండల కాంగ్రెస్పార్టీకి సంబంధించిన ఇదివరకే ఒక్కో మండలం నుంచి నలుగురి చొప్పున పేర్లతో కూడిన జాబితాను సిద్ధం చేశారు. ప్రస్తుతానికి ఇంచార్జి మీనాక్షి నటరాజన్తీసుకున్న నిర్ణయంతో ఆయా జాబితా కాకుండా సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల పేర్లు త్వరగా పేర్లు అందజేయాలని సూచించినట్లు తెలిసింది.

**పదవుల్లో సామాజిక న్యాయం పాటించాం**
కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలోనూ ప్రభుత్వంలోనూ పదవుల పంపిణి సామాజిక న్యాయ పరంగా జరుగుతుందన్నారు.
రాహుల్ గాంధీ మార్గదర్శనంలో "సమాజంలో ఎవరి వాటా వారికే" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపునిస్తూ ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని స్పష్టంగా పేర్కొన్నారు.

**గ్రామ స్థాయిలో పకడ్బందీగా**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతలకు సూచించారు. మండల, జిల్లా స్థాయిల కమిటీల నిర్మాణం సకాలంలో పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పరిశీలకులు, కో-ఆర్డినేటర్లు నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను తెలంగాణలో విస్తృతంగా, విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇతర రాష్ట్రాలకన్నా ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత మనదేనని పేర్కొన్నారు.

# డీఐ పిఆర్వో/ఏ.డి కు ఆత్మీయ వీడ్కోలు, సన్మానం

## బదిలీపై వెళ్తున్న డివిజనల్ పిఆర్వో, సీనియర్ అసిస్టెంట్ లకు వీడ్కోలు

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీ సత్యసాయి జిల్లా డీఐపిఆర్వోగా బదిలీపై పుట్టపర్తికి వెళుతున్న.. కడప జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ డీఐపిఆర్వో పి. వేణుగోపాల్ రెడ్డిని ఆ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కడప కాలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార పౌరసబంధాల శాఖ కార్యాలయంలో.. డీఐపిఆర్వోగా పనిచేసి సత్యసాయి జిల్లాకు బదిలీపై పి. వేణుగోపాల్ రెడ్డికి, డివిజనల్ పిఆర్వో మస్తాన్ సాహెబ్ లకు, అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లకు ఆ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా ఆత్మీయ వీడుకోలు సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు.
ఈ సందర్భంగా.. పలువురు అధికారులు, సిబ్బంది వారి మనోభావాలను వ్యక్తం చేస్తూ బదిలీ అయిన వారితో వారికి విధి నిర్వహణలో వారితో అనుభవాలు, అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలు, వివాదాలకు తావు లేకుండా.. శాఖాధిపతిగా డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి చేసిన సేవలు, డివిజనల్ పిఆర్వోగా మస్తాన్ సాహెబ్, సీనియర్ అసిస్టెంట్ జయశాంత శరీఫా లు విధుల్లో చేసిన సేవలను కొనియాడారు. బదిలీపై వెళుతున్న ప్రాంతాల్లో విధుల్లో అత్యున్నత సేవలను అందించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా డీఐపిఆర్వో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కడప కార్యాలయంలో విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. మీ అందరి సహకారం, సమన్వయంతో ఇంతకాలం.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన అధికార విధులను నిర్వర్తించగలిగానన్నారు. ప్రతి అధికారికి బదిలీ అనేది సర్వ సాధారణమే అయినా.. ఇన్ని సంవత్సరాల పాటు ఈ కార్యాలయంలో అందరితో కలిసి పనిచేసిన అనుభవం ఒక కుటుంబ వాతావరణాన్ని తలపించిందన్నారు. ఈ ప్రాంత వాతావరణం, ఇక్కడి మీడియా మిత్రుల అభిమానం, అధికారులు సిబ్బంది సమన్వయ సహకారం.. తనకు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు.
ఈ సందర్భంగా డీఈఐఈ శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య,ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, టైపిస్తులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా అంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత జగన్ కు సవాల్ విసిరారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ వైసీపీ ఆరోపిస్తున్నట్లు 'తల్లికి వందనం' నిధులు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా, నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయగలరా? అని జగన్ కు సవాల్ విసిరారు.



విద్య విలువ తెలిసిన నాయకుడు నారా లోకేష్ అయితే.. విద్యకు ప్రాధాన్యతనిచ్చిన ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా ఉన్నారు. 67లక్షల 27వేల 164 మందికి తల్లికి వందనం అందజేశాం. దాదాపు 8,745 కోట్లు తల్లికి వందనం కింద డైరెక్టుగా తల్లుల అకౌంట్లలోకి నిధులు జమ అయ్యాయి. తల్లిదండ్రులు, పిల్లలు చాలా ఆనందంగా ఉన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టుకుంటూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ బాబు ల కృషి ఎనలేనిది. తల్లికి వందనం పథకానికి 10వేల 091 కోట్లు వ్యయం చేయనున్నాం. పాఠశాలల అభివృద్ధి కోసం 13వేల 046 కోట్లు వెచ్చించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తున్నాం. ఒక్కరుంటే 13వేలు, ఇద్దరుంటే 26వేలు, ముగ్గురుంటే 36వేలు, నలుగురుంటే 52వేలు, ఐదుగురుంటే 65వేలు అందజేశాం. ఒక కుటుంబంలో ముగ్గురు ఆడబిడ్డలున్నారు, వారికి తల్లికి వందనం అందడంతో పత్రికా ముఖంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 5మంది కి 65వేలు తల్లికి వందనం అందడంతో వారు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ లకు ఫోన్లు చేసి మా బిడ్డలకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో జగన్ "నాచెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ"అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. ఎన్నికలకు ముందు జగన్ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే మోసం చేశారు. ఒకరికే ఇచ్చి పరిమితులు పెట్టారు. ఎన్డీయే ప్రభుత్వం పరిమితులు పెట్టలేదు, ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు అమ్మఒడి అందజేసింది. 2022-23లో జగన్ రూ.42లక్షల 61వేల మందికే అమ్మఒడి ఇచ్చారు. మొత్తం రూ.5వేల 500 కోట్లే ఇచ్చారు. వారు 42లక్షల 61 వేల మందికి మాత్రమే ఇచ్చారు. మేం 67లక్షల 27 వేల మందికి ఇచ్చాం. అదనంగా దాదాపు 25 లక్షల మందికి అదనంగా తల్లికి వందనం అందజేశాం. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరున విద్యార్థులకు కిట్లు కూడా అందజేశాం.ఆ కిట్లల్లో పిల్లలకు కావాల్సిన పుస్తకాలు, బ్యాగులు, ట్రై, డిక్షనరీ అన్నీ కలిపి 2,220 రూపాయలు విలువ చేసే కిట్ అందజేశాం. విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకున్న యువగళం నాయకుడు నారా లోకేష్. మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాం. అన్ని సంక్షేమ హాస్టల్స్ లకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. 2014-2019లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టేవారం 2019-24లో అధికారం వెలగబెట్టిన రంగుల రెడ్డి మధ్యాహ్న భోజన పథకాన్ని తీసేశారు. డొక్కా సీతమ్మ పేరున మళ్లీ మధ్యాహ్న భోనం అందజేస్తున్నాం. మెగా డిఎస్సీపై తొలి సంతకం అన్నాం చేసి చూపించాం. 16,347 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చాం. ఇది గిట్టని వైసీపీ నాయకులు 24 కేసులు పెట్టించారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లగా సుప్రీం కోర్టు కూడా వైసీపీకి మొట్టికాయలు వేసింది. ఎన్నికల్లో కూటమికి ప్రజలు సంపూర్ణ మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఏ నమ్మకంతో మాకు ఓట్లేశారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోంది. వైసీపీ పాలనలో అనేకమంది సలహాదారులు ఉన్నప్పటికి రాష్ట్రాభివృద్ధికి ఏమీ చేయలేదు. జగన్ శవ రాజకీయాలు చేస్తూ శవాలవద్దకూడా నవ్వే శాడిస్టు జగన్. శవ రాజకీయాలు చేయడం, మహిళలను అవమానించడం జగన్ పేటెంట్. తల్లి, చెల్లిని రోడ్డుపాలు చేశారు. జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మారలేదు. మళ్లీ బుద్ధి చెప్పడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఒక్కో విద్యార్థికి ఇచ్చే తల్లికి వందనం రూ.15 వేలల్లో పాఠశాల అభివృద్ధికి 2 వేలు, విద్యార్థుల తల్లులు ఖాతాల్లో 13 వేలు వేయడం జరిగింది. లోకేష్ జేబుల్లోకి తల్లికి వందనం డబ్బులు 2వేలు వెళ్లాయని చెబుతున్నారు. 2 వేలు లోకేష్ జేబులోకి వెళ్లినట్లు నిరూపిస్తే మంత్రి, ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేయడానికి సిద్ధమని సవాల్ విసురుతున్నా. నిరూపించలేకపోతే జగన్ పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమా? ప్రజల్ని డైవర్ట్ చేయాలనుకుంటున్నారు. ప్రజలే మిమ్మల్ని డైవర్ట్ చేశారు. జగన్ కు ప్రతిపక్ష హోదా కూడ ఇవ్వలేదంటే ప్రజలకు జగన్ పై ఎంతటి వ్యతిరేకత ఉందో అర్థమౌతోంది. అందరికి ఇబ్బంది పెట్టారు. అనవసరం గా నిందలు వేస్తే సహించేది లేదు. ముక్కు నేలకేసి క్షమాపణ కోరాలి, డైవర్షన్ పాలిటిక్స్ మానాలి. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పినా బుద్ధి రాలేదు. చెప్పిన విధంగా మాట నిలబెట్టుకున్నాం. కష్టకాలంలోనూ తల్లికి వందనం ఇవ్వడం గొప్ప విషయం. ప్రస్తుతం ఇస్తున్న తల్లికి వందనం భావితరాల విద్యార్థుల మంచి భవిష్యత్తుకు తోడ్పడుతుందని మంత్రి సవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీబీపేట్ గ్రామంలో చిరుత హల్చల్

**హైదరాబాద్ పెన్ పవర్:** కల్వేర్ మండలం బిబిపేట్ గ్రామంలో టెన్షన్ నెలకొంది. మాజీ జడ్పిటిసి గుండు మోహన్ ఇంట్లోకి చిరుత చొరబడింది. ఘటనలతో గ్రామస్థులు ఆందోళనలో వుండిపోయారు. పెద్దపెద్ద శబ్దాలతో పులిని బయటకు పంపే ప్రయత్నాలు చేసారు. గ్రామస్థులు సమాచారం ఇచ్చిన ఘటన స్థలానికి ఫారెస్ట్ అధికారులు చేరుకున్నారు. ..

## అగ్నివీర్ సైనికుడు మురళీ నాయ్ కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన అగ్నివీర్ సైనికుడు శ్రీ మురళీ నాయక్ కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించి రూ. 25 లక్షలు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు శనివారం ఉదయం మురళీ నాయక్ తల్లితండ్రులకి పవన్ కళ్యాణ్ పంపించిన రూ. 25 లక్షల చెక్కును తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కల్లి తండాకు వెళ్ళి అందచేశారు. ఈ కార్యక్రమంలో అహుడ ఛైర్మన్ టి.సి.వరుణ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జనసేన పార్టీ నేతలు పత్తి చంద్రశేఖర్, కాయగూరల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఛీఫ్ ను కలిసిన మంత్రి శ్రీహరి

**హైదరాబాద్ పెన్ పవర్:** గాంధీ భవన్ లో పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో మంత్రి వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.
మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నాకు మంత్రి పదవి ఇచ్చినందుకు బాధ్యత గా నిర్వహిస్తా. నాకు మంత్రిగా అవకాశం ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి,పీసీసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు జీవితాంతం రుణపడి ఉంటా. నేను చచ్చే వరకు ప్రజల్లో ఉండి, ప్రజలకు సేవ చేస్తా

**మక్తల్ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.**
రాహుల్ గాంధీ ఆలోచన మేరకే రాష్ట్రంలో కులగణన చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. రాజాకీయల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. నేను మంత్రి కావడానికి బహబూబ్నగర్ ఎమ్మెల్యేలందరు సపోర్ట్ చేశారు...వారికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం



**హైదరాబాద్ పెన్ పవర్:** మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దకాల్వల, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు.
డీజే సప్పుళ్లు, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించారు. వివేక్ మాట్లాడుతూ జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషం. ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేసానని గెలిపించారు. నేను ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా, అక్రమాలు లేకుండా అభివృధి చేస్తాను. ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చూపించడం జరిగింది. అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివృద్ధి చేస్తాను. ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు. నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నానని అన్నారు.
ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది. నేను విద్య పైన దృష్టి పెట్టి సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి. నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

## ప్రజల మనసు చొరగొన్నవాళ్ళకే అవకాశం -కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నేతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజల మనసు చొరగొన్నవాళ్ళకే రాబోవు బల్దియా ఎన్నికలలో అవకాశం కల్పిస్తామని ఖైరతాబాద్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నేతలు పేర్కొన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 లో ని లేక్ వ్యూ బంజారా లో ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, కార్పొరేటర్లు విజయ రెడ్డి, సంగీత హాజరై మాట్లాడారు. త్వరలో రానున్న బల్దిగా ఎన్నికలకు ప్రతి కార్యకర్త సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బల్దియా ఎన్నికలలో వందకు పైగా సీట్లను గెలుచుకొని జిహెచ్ఎంసి లో కాంగ్రెస్ సత్తా చాటుదామని అన్నారు. సిఫార్సులేఖలు, ఇతర పద్ధతులలో కార్పొరేటర్ సీట్లు కేటాయించడం అని కేవలం స్థానిక ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే కార్యకర్తలకు అవకాశం ఇస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పనిచేయాలని సూచించారు. నియోజకవర్గంలో ఎలాంటి విభేదాలు లేవని చిన్న చిన్న సమస్యలు ఉంటే సరి చేసుకుంటూ ముందుకు సాగుతామని రోహిన్ రెడ్డి అన్నారు. దానంకు మంత్రి పదవిపై ప్రశ్నించగా తప్పనిసరిగా మంత్రి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం చూసుకుంటుందని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని ప్రతి డివిజన్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని అన్నారు.

## ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రచ్చ రచ్చ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయరెడ్డి,దానం నాగేందర్ వర్గీయుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బంజారా హిల్స్ లోని లేక్ వ్యూ బంజారా ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రోహిన్ రెడ్డి,మేయర్ గద్వాల విజయలక్ష్మి,కార్పొరేటర్లు సంగీత తదితరులు హాజరయ్యారు.10 గంటలకు ప్రారంభమైన సమావేశానికి గంటన్నర ఆలస్యంగా వచ్చిన ఖైరతాబాద్ కార్పొరేటర్ తన వర్గీయుల తో మాట్లాడిస్తుండగా ఎమ్మెల్యే దానం నాగేందర్ అడ్డు తగిలి అవకాశం ఇచ్చామని ఎక్కువ చేస్తున్నారా మైక్ ఇచ్చేయాలంటూ ఆదేశించారు.మైక్ మీకు ఇవ్వవలసిన అవసరం లేదు తమ వాళ్ళు మాట్లాడతారంటూ విజయ రెడ్డికి సమాధానం చెప్పారు. దీంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. దానం విజయా రెడ్డి వర్గీయులు ఒకరిని ఒకరు నెట్టుకున్నారు.దీంతో రోహిన్ రెడ్డి కలగజేసుకొని ఇరు వర్గీయులను శాంతింప చేశారు.

# అంగరంగ వైభముగా స్వామి వారి నిత్య కల్యాణం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల,గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన,పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణ ధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్రబెల్లం, మాంగళ్య ధారణ,తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# అప్పన్న సేవలో ప్రముఖులు

**హైదరాబాద్ పెన్ పవర్:** శనివారం విశాఖనగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఎంఎల్ సి మంతెన సూర్య నారాయణ రాజు,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మారీ టైన్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య స్వామివారిని దర్శించు కున్నారు వీరికి ప్రోటోకాల్ సహాయకార్య నిర్వహణాధి కారి నక్కన ఆనందకుమార్ ఆలయ ద్వజస్తంభం వద్ద స్వాగతం పలికి నాదస్వర వేద మంత్రాలతో ఆలయం లోనికి తీసుకువెళ్లే ముందుగా కప్పస్తంభము ఆలింగనము తదుపరి బేడా మండపము ప్రదక్షణ తదుపరి స్వామివారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వ చనము అనంతరము ప్రోటో కాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి స్వామివారి పటము ప్రసాదాలను బహుకరించారు

### విద్యుత్ వైర్లు తగలడంతో టిప్పర్ దగ్ధం డ్రైవర్ మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** కాజిపల్లి గ్రామంలో ఉన్న బిల్వాని కంకర క్రషర్లో అగ్నిప్రమాదం సంభవించింది. హైటెన్షన్ విద్యుత్ వైర్లు టిప్పర్ కు తగలడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. ఘటనలో టిప్పర్ పూర్తిగా దగ్ధం అయింది. మంటల్లోచిక్కుకుని డ్రైవర్ రాంసుజన్ మృతి చెందాడు. మృతుడు మృతుడు మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తి. ఐడీఎబొల్లారం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏ.డీ./డీఐ పిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన పద్మజ

**హైదరాబాద్ పెన్ పవర్:** వైయస్సార్ కడప జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సహాయ సంచాలకులు (ఏ.డి.)గా పద్మజ బాధ్యతలను స్వీకరించారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ.. చిత్తూరు జిల్లా లో సహాయ సంచాలకులు (ఏ.డి.)గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై కడప జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో ఏ.డీ.గా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

ఈ సందర్బంగా ఏ.ఈ.ఐ.ఈ శ్రీనివాస రావు, డివిజనల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్,ఏవీఎస్ నాగయ్య, రికార్డ్ అసిస్టెంట్ ఈశ్వరయ్య, ఇతర సిబ్బంది ఏడికి అభినందనలు తెలియజేశారు.

# ఆలేరు ఎమ్మెల్యే ఇంట్లో వ్యక్తి ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇంట్లో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఎమ్మెల్యే ఇంట్లో పనిచేసే గంధమల్ల రవి ఐలయ్య ట్లోని 3వ అంతస్తులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా గంధమల్ల రవి విషయమై వారం రోజుల క్రితం ఐలయ్య ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం. గంధమల్ల రవి ఆత్మహత్య కారణాలు ఇంకా బయటకు రాలేదు.

# సచ్చన్నంగా రక్తదానం చేయండి: దేశాయ్ నెట్వర్క్ అధినేత, టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్

**హైదరాబాద్ పెన్ పవర్:** మండలం గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశాయ్ నెట్వర్క్ యూత్ వారి మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దేశాయి నెట్వర్క్ అధినేత టిడిపి నాయకులు గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా,అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న, రక్తదానం.మహాదానం అంటూ ఎన్ని ప్రచారాలు చేసినా, స్పందన మాత్రం కొందరిలోనే కనిపిస్తోంది. రక్తదానం చేయాలని ఉన్నా కొన్ని అపోహలు, మనకెందుకులే అన్న భావనతో చాలా మంది రక్తదానం చేసేందుకు ఇష్ట పడడంలేదు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రస్తుతం సేకరిస్తున్న రక్తం ఆపదలో ఉన్నవారికి సరిపోవడంలేదు. విపత్కర పరిస్థితుల్లో మేమున్నామంటూ కొంతమంది రక్తదాతలు ముందుకొచ్చి దానం చేయడంతోపాటు అడపాదదపా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాల్లో పాల్గొంటూ అపాయంలో ఉన్నవారిని ఆదుకుంటున్నారు. ఇటువంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, యువకులు చొరవచూపి రక్తదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

18-60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతమైన వ్యక్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు.రక్తదానం చేయడానికి ముందు దాతలు తమ రక్తాన్ని తెలుసుకోవడం,సమీప రక్త బ్యాంక్లో నమోదు చేసుకోవడం ముఖ్యం.ఈ రోజు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు, పళ్ళు జ్యూస్ అందజేస్తున్నారు, ఇది దాతలను మరింత ప్రోత్సహిస్తున్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 సమాజంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేస్తోంది."రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి" అనే థీమ్తో, ఈ రోజు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి,ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తోంది.రక్తదానం ఒక చిన్న చర్య కాదు.ఇది సమాజంలో సమరస్యాన్ని,జీవన ఆశను నింపే గొప్ప దానం.ఇటువంటి సమయంలో స్వచ్ఛంద సంస్థలు, యువకులు చొరవచూపి రక్తదానానికి ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో మల్లెల ఆర్ఫ్రెండ్ రాజ్ , మండల క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వలి, రైస్ మిల్ నారాయణరెడ్డి, శివ ,కాసిం, విశ్వనాథ్,సత్తిరెడ్డి,వీరేష్,పార్టీ నాయకులు కార్యకర్తలు దేశాయ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ ఘటనపై ఎన్నో అనుమానాలు

# పక్షి ఏమైనా ఢీ కొట్టిందా


**హైదరాబాద్ పెన్ పవర్:**
మూలుగా మనం బైక్ మీద ప్రయాణిస్తున్నప్పుడు.. అనేక జాగ్రత్తలు తీసుకుంటాం. హెల్మెట్ పెట్టుకుంటాం, టైర్లలో గాలి ఉందో, లేదో చూసుకుంటాం. పెట్రోల్ ను చెక్ చేసుకుంటాం.. ఇక త్రి చక్ర, నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణిస్తున్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉంటాం అలాంటిది ఒక దేశం నుంచి మరొక దేశానికి వెళ్తున్నప్పుడు.. అది కూడా అంతర్జాతీయ విమానం ప్రయాణిస్తున్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఏ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి? కానీ ఇవేవీ పాటించలేదా? విమానాన్ని పరిశీలించలేదా? నిర్లక్ష్యంగా వదిలేశారా? ప్రయాణికుడు తాను పరిశీలించిన లోపాలను ట్విట్టర్ వేదికగా విమానయాన సంస్థకు తెలియజేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందా? ఇప్పుడు ఇవే ప్రశ్నలను నిపుణులు లేవ నెత్తుతున్నారు. జరిగిన దారుణంపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.. టేక్ ఆఫ్ ఆయన విమానం వెంటనే కూలిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. గతంలో పైలట్ పనిచేసిన అనుభవం ఎహసాన్ ఖలీద్ అనే వ్యక్తికి ఉంది. ఈ ప్రమాదాన్నిపద్యంలో ఆయన స్పందించారు. విమానానికి ల్యాండింగ్ గేర్ కిందికి ఎలా ఉంటుందని ఆయన విస్మయ వ్యక్తం చేశారు. ఆ గేర్ కిందికి ఉండడం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. విమానం నడుపుతున్న పైలట్ ఏటీసీకి "మేడే కాల్" ఇచ్చారంటే అందులో వ్యవస్థ విఫలమైనట్టేనని పేర్కొన్నారు.. అసలు ల్యాండింగ్ గేర్ కిందకు ఉండడమే అర్థం కావడం లేదని ఆయన పేర్కొన్నారు. "విమానం గాల్లో ఎగిరిన వెంటనే ల్యాండింగ్ గేర్ దానంతట అదే లోపలికి వెళ్ళిపోతుంది. కూలిన విమానానికి సంబంధించిన ల్యాండింగ్ గేర్ కిందకు ఉంది. ఈ ప్రకారం ఇంజన్ విఫలం చెందినట్టే భావించాలని" ఖలీద్ చెప్తున్నారు. " లోహ విహంగం శక్తిని కోల్పోయింది. దానికి ఇంజన్లో తలెత్తిన లోపం కూడా కారణం కావచ్చు. సాధారణంగా విమానానికి సంబంధించి రెండు ఇంజన్లు ఒకేసారి వైఫల్యం చెందే అవకాశాలు ఉండదు. ఒకవేళ అంతటి స్వల్పకాలంలో ఏదైనా పక్షి ఢీకొంటే కూడా ఇంజన్లు విఫలమయ్యే అవకాశం లేదని" ఎహసాన్ ఖలీద్ పేర్కొన్నారు.అమెరికాలో ఏరో స్పేస్ సేఫ్టీ కన్సల్టెంట్ గా పనిచేస్తున్న ఆంటోనీ బ్రిక్ హౌస్ కూడా ఖలీద్ మాదిరిగానే అనుమానాలను వ్యక్తం చేశారు. టేక్ ఆఫ్ అయిన విమానానికి




ల్యాండింగ్ గేర్ అసహజంగా ఉండడం ఈ ప్రమాదానికి కారణమని ఆయన భావించారు. విమానం ఉన్నట్టుండి ఒకేసారి కూలిపోతున్నప్పుడు.. ఆ దృశ్యాలను చూస్తే రన్వే వైపు ప్రయాణిస్తున్నట్టుగా కనిపించిందని ఆయన పేర్కొన్నారు.. " అంతమంది ఉన్న విమానం ప్రయాణించడానికి పూర్తి సంసిద్ధతతో ఉందా? విమానాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేశారా? విమానానికి కీలకమైన రెక్కల స్లాట్, ఫ్లాప్ లు సరైన మార్గంలోనే ఉన్నాయా? అవి విమానం ఎగరడానికి సహకరిస్తున్నాయా? విమానం కూలిపోయిన తర్వాత కనిపిస్తున్న దృశ్యాలను చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. విమానాలను నడిపే క్రమంలో ల్యాండింగ్, టేక్ ఆఫ్ అనేవి అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సిన దశలు.. గాల్లో ఎగిరిన అభిమానాలు 200 నుంచి 650 అడుగులకు పైగా ఎత్తుకు చేరుకోలేనప్పుడు పైలెట్లు కచ్చితంగా టేక్ ఆఫ్ ఆపేస్తారు. అలాంటప్పుడు చివరి దశలో ఉండగానే ఈ సమస్య ఉత్పన్నమై ఉంటుందని"అమెరికా ఏవియేషన్ సేఫ్టీ కన్సల్టెంట్ జాన్ ఎం కాక్స్ ప్రకటించారువిమానానికి సంబంధించిన రెండు ఇంజిన్లు విఫలం కావడం లేదా పక్షి ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని నిపుణులు అంచనాబిస్తున్నారు.. విమానం కూలిపోతున్నప్పుడు.. ఆ దృశ్యాలను చూస్తుంటే ఇంజన్లు శక్తిని అందించడంలో విఫలమైనట్టు తెలుస్తోంది. ఇదే అభిప్రాయాన్ని విమానయాన శాఖలో వైట్ బాడీ పైలెట్లుగా పనిచేస్తున్న వ్యక్తులు వ్యక్తం చేశారు. ఒక ఇంజన్ గనుక విఫలమైతే విమానం ఊగిపోతుంది.. కానీ అక్కడ అలాంటి పరిస్థితి లేదు. పైగా అభిమానం స్థిరంగానే ఉంది. ఈ ప్రకారం చూసుకుంటే రెండు ఇంజన్లు విఫలమైనట్టే అనుకోవాలి. రెండు ఇంజన్లలో త్రస్ట్ లేదని ఓ కమాండర్ వెల్లడించారు. అనుకోకుండా పక్షులు ఢీకొంటే వెంటనే ఇంజన్లలో మంటలు ఏర్పడి ఉండవచ్చని.. అందువల్లే విమానం తన రెండు శక్తిని కోల్పోయి ఉంటుందని సీనియర్ పైలెట్లు చెబుతున్నారు.. ఒక ఇంజన్ విఫలం కావడం వల్ల.. లాండింగ్ గేర్ పైకి రాకపోవడం వల్ల.. రెండవ ఇంజన్ కూడా పూర్తిస్థాయిలో శక్తిని ఉత్పత్తి చేయలేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని..ఆ సీనియర్ పైలెట్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సైప్రస్ కు మోడీ.. టార్గెట్ టర్కీ...

**హైదరాబాద్ పెన్ పవర్:**
జీ7 సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ కెనడాకు వెళ్లనున్నారు. మొదట ఈ సదస్సుకు భారత్కు ఆహ్వానం అందలేదు. అయితే జీ7 సభ్యదేశాల ఒత్తిడితో కెనడా తప్పనిసరి పరిస్థితిలో భారత్ను ఆహ్వానించింది. దీంతో మోదీ కెనడా వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఓ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. అతి చిన్న దేశంలోనూ పర్యటన షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 జూన్ 15-16న సైప్రస్ను సందర్శించారు, ఇది 23 సంవత్సరాల తర్వాత భారత ప్రధాని చేసిన తొలి పర్యటన. జీ7 శిఖరాగ్ర సమావేశానికి (జూన్ 15-17కెనడా) వెళ్లే మార్గంలో సైప్రస్లోనూ పర్యటించాలని నిర్ణయించుకున్నారు. అయితే ఈ సైప్రస్తో మనకు పెద్దగా వ్యాపార, సైకిన సంబంధాలు కూడా లేవు. కానీ, మోదీ ఈ దేశంలో పర్యటన ఖరారు చేసుకున్నారు. దీని వెనుక పెద్ద వ్యూహం ఉందన్న చర్చ జరుగుతోంది. టర్కీ-పాకిస్తాన్ ఐక్యతకు చెక్ పెట్టడానికి, టర్కీ శత్రు దేశాలైన సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో మైత్రిని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్యగా నిలిచింది.2025 ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా టర్కీ పాకిస్తాన్కు సైనిక, రాజకీయ మద్దతు ఇచ్చింది. టర్కీ డ్రోన్ టెక్నాలజీ, ఆయుధ సరఫరాల ద్వారా పాకిస్తాన్తో సహకారాన్ని బలపరిచింది. ఈ నేపథ్యంలో, శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా.. టర్కీతో విభేదాలున్న సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో భారత్ సంబంధాలు రాజకీయంగా కీలకమయ్యాయి.మోదీ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్తో చర్చలు జరుపుతారు. ఆర్థిక, వాణిజ్య, ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (%×వీజుజ%)పై దృష్టి సారించారు. %×వీజుజ%, టర్కీ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా, సైప్రస్, గ్రీస్ ద్వారా యూరప్ను మధ్యప్రాచ్యంతో కలుపుతుంది. సైప్రస్ ఈ కారిడార్లో భాగస్వామ్యం టర్కీకి ఆర్థిక, రాజకీయ



ఒత్తిడిని సృష్టిస్తుంది.

**టర్కీ శత్రు దేశాలతో మైత్రి..**

టర్కీకి సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో దీర్ఘకాల విభేదాలున్నాయి. 1974 టర్కీ ఆక్రమణ తర్వాత ఉత్తర సైప్రస్ వివాదం కొనసాగుతోంది. భారత్ సైప్రస్ ఐక్యత, సార్వభౌమత్వానికి యూఎన్ తీర్మానాల ద్వారా మద్దతిస్తుంది.తూర్పు మధ్యధరా సముద్ర సరిహద్దులపై టర్కీ-గ్రీస్ వివాదాలున్నాయి. భారత్-గ్రీస్ సైనిక, ఆర్థిక సహకారం బలపడుతోంది, రక్షణ ఒప్పందాలు విస్తరిస్తున్నాయి. ఆర్మేనియా-అజర్బైజాన్ నాగోర్నో-కరాబాఖ్ వివాదంలో టర్కీ అజర్బైజాన్కు మద్దతిచ్చింది. భారత్ ఆర్మేనియాకు ఆయుధ సరఫరా, రాజకీయ మద్దతు ద్వారా టర్కీ ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది.

**రాజకీయ, అంతర్జాతీయ ప్రభావం**

సైప్రస్ 2026లో ఈయూ కౌన్సిల్ అధ్యక్షత వహించనుంది, ఇది భారత్-ఇయూ సంబంధాలను బలోపేతం చేస్తుంది. సైప్రస్ యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వం, కాశ్మీర్ విషయంలో భారత్కు మద్దతిచ్చింది. పహల్గామ్ దాడిని ఖండించి, ఇయూ స్థాయిలో సరిహద్దు ఉగ్రవాద వ్యతిరేక చర్చలను ప్రోత్సహించింది.లిమాసోల్లో మోదీ, క్రిస్టోడౌలిడెస్ వ్యాపార సమావేశంలో పాల్గొన్నారు, రెండు దేశాల వ్యాపారవేత్తలను కలిపారు. సైప్రస్ మోదీకి 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకరియోస్ ' అవార్డు ప్రదానం చేసింది. సైప్రస్ విభజన రేఖ సందర్శన టర్కీకి రాజకీయ సందేశంగా నిలిచింది.మోదీ సైప్రస్ సందర్శన టర్కీ-పాకిస్తాన్ ఐక్యతకు చెక్ పెట్టడానికి, సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో మైత్రిని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్య. %×వీజుజ%, ఇయూ సహకారం ద్వారా భారత్ టర్కీ ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది. ఈ పర్యటన మధ్యప్రాచ్య, యూరప్లో భారత్ రాజకీయ, ఆర్థిక స్థానాన్ని బలపరిచింది.

# పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించిన సి డబ్ల్యూ సి బృందం

**హైదరాబాద్ పెన్ పవర్:** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని శనివారం కేంద్ర జలసంఘం బృందం సందర్శించింది. జలసంఘం సభ్యుడు యోగేష్ పైథాంకర్ చీఫ్ ఇంజనీర్ హెచ్ ఎస్ సెనేగర్, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చీఫ్ ఇంజనీర్ రమేష్ కుమార్లతో కూడిన బృందం ప్రాజెక్ట్ ను సందర్శించింది. పోలవరం ప్రాజెక్ట్ లో జరుగుతున్న డయాఫ్రమ్ వాల్, బాట్రస్ డామ్, గ్యాప్ 1 పనులు, ఎగువ, దిగువ కాఫర్ డామ్,స్పిల్ వేలను బృందం పరిశీలించింది.బట్రస్ డామ్, డయాఫ్రమ్ వాల్ నిర్మాణ తీరు గురించి జలవనరుల శాఖ అధికారులు %నివఅంతీఖ% బృందానికి వివరించారు. నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను వారు కోరారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనులు చేస్తున్నాయని జలవరుల శాఖ అధికారులు వివరించారు. ఈ బృందం వెంట పోలవరం ఈఎన్సి కే నరసింహమూర్తి, ఈఈలు డి శ్రీనివాస్, కే బాలకృష్ణ, డిఈలు అనీల్ కుమార్, శ్రీరాం పటేల్,మల్లికార్జున్, ఏఈఈలు అనీల్ కుమార్, పద్మ కుమార్, సురేష్, అరుణ్, కుమారస్వామి, పోలవరం ప్రాజెక్టు ఎం ఈ ఐ ఎల్ జీఎం గంగాధర్, డిజిఎం మురళి పమ్మి , పాండే, వెంకటేష్ ఉన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం...

**హైదరాబాద్ పెన్ పవర్:** అగ్రిగోల్డ్ బాధితులకు గుడ్‌న్యూస్. దశాబ్దాల పోరాటానికి త్వరలో న్యాయం జరగనుంది. కడుపుకట్టుకుని కూడబెట్టుకున్న సొమ్ము.. మళ్లీ తిరిగి ఇచ్చేందుకు సర్వం సిద్ధమవుతోంది. మరి బాధితులకు ఏవిధంగా నష్టపోయిన సొమ్ము అందించనున్నారు. దీనికి ప్రభుత్వ కార్యాచరణ ఎలా ఉండబోతోంది..? తెలుసుకుందాం.ఆస్తుల పునరుద్ధరణ ద్వారా ఊరట లభించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) ద్వారా జప్తు చేసిన అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను బాధితులకు పంపిణీ చేయడానికి కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ ఆస్తుల మార్కెట్ విలువ సుమారు రూ. 6 వేల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఈడీ హైదరాబాద్ జోన్ కార్యాలయం, అగ్రి గోల్డ్ గ్రూప్ కంపెనీలు నడిపిన పొంజీ స్కీమ్ బాధితులకు సంబంధించి రూ.611 కోట్ల విలువైన ఆస్తులను పునరుద్ధరించడం ద్వారా మరోసారి విజయాన్ని సాధించింది. అటాచ్‌మెంట్ సమయంలో వీటి విలువ రూ.611 కోట్లు కాగా, ప్రస్తుత మార్కెట్ విలువ రూ.1,000 కోట్లు మించిపోయే అవకాశం ఉందిఈ ఏడాది మే నెలలో ఈడీ, మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూా%) 2002 సెక్షన్ 8(8) కింద ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో అటాచ్ చేసిన స్థిర, చర ఆస్తులను ఆంధ్రప్రదేశ్ సీఐడీకి విడుదల చేసి, ఆస్తులను బాధితులకు తిరిగి అప్పగించే నిమిత్తంగా ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ డిపాజిటర్ల పరిరక్షణ చట్టం (%ూూౌణఖీజు%), 1999 ప్రకారం పునరుద్ధరించాలని కోరింది. హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు, ఈ పిటిషన్‌ను జూన్ 10, 2025న ఆమోదించింది. ఈ మేరకు 397 స్థిర ఆస్తుల పునరుద్ధరణకు మార్గం సుగమం అయింది. వీటిలో 380 ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో, 13 తెలంగాణలో, 4 కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్నాయి. వీటిలో వ్యవసాయ భూములు, నివాస, వాణిజ్య స్థలాలు, అపార్ట్‌మెంట్లు ఉన్నాయిఅగ్రి గోల్డ్ గ్రూప్‌పై ఈడీ 2018లో దర్యాప్తు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, అండమాన్ %ం% నికోబార్ లలో నమోదైన పలు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈ కేసు విచారణకు వచ్చింది. అగ్రి గోల్డ్ కంపెనీలు అసలైన రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పొంజీ స్కీమ్ నడిపి దాదాపు 19 లక్షల ఖాతాదారుల నుంచి రూ.6,380 కోట్లను వసూలు చేశాయి. 130కి పైగా కంపెనీలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి 'ప్లాట్ అడ్వాన్స్' పేరుతో డిపాజిట్లు వసూలు చేశారు. వేలాది కమిషన్ ఏజెంట్లను నియమించి ప్రజలను మోసం చేశారు. ఈ డబ్బులను వారు ప్రజలకు తెలియకుండా పవర్, డైరీ, ఆరోగ్యం, ఎంటర్‌టైన్‌మెంట్, వ్యవసాయ రంగాల్లో పెట్టుబడులు పెట్టారు. ఒప్పందం ప్రకారం డబ్బును వెనక్కి ఇవ్వడంలో విఫలమయ్యారు.ఆస్తుల విలువ: ఈడీ దర్యాప్తులో భాగంగా దాదాపు రూ.4141.2 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులను అటాచ్ చేసింది. 2020 డిసెంబర్‌లో అవ్వ వెంకట రామారావు, అవ్వ శేషు నారాయణ రావు, అవ్వ హేమ సుందర వర ప్రసాద్‌ను అరెస్ట్ చేసింది. 2021 ఫిబ్రవరిలో 14 మందిపై ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. 2024 మార్చిలో మరో 22 మందిపై సప్లిమెంటరీ చార్జ్‌షీట్ సమర్పించారు.అంతకు ముందు 2025 ఫిబ్రవరిలో రూ.3,339 కోట్ల విలువైన ఆస్తులను బాధితులకు పునరుద్ధరించారు (ప్రస్తుత విలువ రూ.6,000 కోట్లు). తాజా పునరుద్ధరణతో కలిపి మొత్తం రూ.3,950 కోట్ల విలువైన ఆస్తులు బాధితులకు తిరిగి అప్పగించబడ్డాయి. వాటి ప్రస్తుత మార్కెట్ విలువ రూ.7,000 కోట్లకు పైగా ఉంటుంది. ఈ చర్యలు నేరస్థుల వద్ద నుండి దోచుకున్న ఆస్తులను తిరిగి న్యాయబద్ధంగా బాధితులకు అప్పగించడంలో ఈడీ తీసుకున్న ప్రాముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.అగ్రిగోల్డ్ స్కామ్ బాధితులకు ఈడీ ఆస్తుల పంపిణీ ప్రక్రియ ఒక చారిత్రక అడుగుగా నిలుస్తుంది. రూ. 7,000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను బాధితులకు అందించే ఈ ప్రక్రియ, దశాబ్దకాలంగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి ఒక సానుకూల మలుపు. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు, ఈడీ, సీఐడీ సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఆశిస్తున్నారు. ఈ కృషి, ఆర్థిక మోసాల బాధితులకు న్యాయం అందించడంలో ఒక ఆదర్శంగా నిలుస్తుంది, అలాగే భవిష్యత్తులో ఇలాంటి స్కామ్‌లను నిరోధించేందుకు కఠిన చర్యల అవసరాన్ని గుర్తు చేస్తుంది.

# ట్రెండింగ్ లో కేసీఆర్ జగన్ కం బ్యాక్...

**హైదరాబాద్ పెన్ పవర్:**



అధికారం కోసం రాజకీయ పార్టీలు ఏమైనా చేస్తాయి. ఎలాంటి పనులకైనా పాల్పడుతుంటాయి. ఎందుకంటే అధికారం అనేది మత్తు లాంటిది. అధికారమనేది మంత్రదండం లాంటిది. దానివల్ల వెనకేసుకోవచ్చు.. దాచుకోవచ్చు.. గిట్టని వాళ్లను పాదాల కింద తొక్కవచ్చు. అందువల్లే రాజకీయ నాయకులు అధికారం కోసం అర్రులు చాస్తూ ఉంటారు.వెనకటి కాలంలో అధికారం కోసం రాజకీయ నాయకులు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించేవారు. కార్యకర్తలతో మంతనాలు జరిపేవారు. పై స్థాయి నాయకులతో భేటీలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు రాజకీయాల ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది కదా. రాజకీయాలు చేసే తీరు పూర్తిగా వేరే తీరు సంతరించుకుంది కదా. అందువల్లే రాజకీయ నాయకులు తమ సిద్ధాంతాలను మార్చేసుకున్నారు. తమ వ్యూహాలకు వేరే విధంగా పదును పెట్టుకున్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత రాజకీయ నాయకులు మరింతగా మారిపోయారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రజలతో సంబంధాలు నెరిపే కంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ జాబితాలో ఈ నాయకుడు ఆ నాయకుడు అని తేడా లేదు.. అందరూ అలానే ఉన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకురారు. కేవలం వారి సొంత ప్రయోజనాలు మాత్రమే నాయకులకు గుర్తుకు వస్తుంటాయి. అధికారం దూరమైతే వారికి ప్రజలు గుర్తుకు వస్తుంటారు. ముందుగానే చెప్పినట్టు ఈ కాలంలో సామాజిక మాధ్యమాల వినియోగం పెరిగిపోయింది.. సోషల్ మీడియా లేకుంటే రాజకీయ నాయకులకు నిమిషం కూడా గడవలేని పరిస్థితి నెలకొంది. అందువల్లే వారు సోషల్ మీడియాలో తమ కిరాయి సైన్యంతో రకరకాల ప్రచారాలు చేయిస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి ఏదో జరిగిపోతుందని.. ప్రజలు మొత్తం తీవ్రమైన దుఃఖంలో ఉన్నారని.. విపరీతమైన కష్టంలో ఉన్నారని.. ఈ సమయంలో తమ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆ రాజకీయ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో పెడ బొబ్బలు పెడుతున్నారు. అంతేకాదు తమ సోషల్ మీడియా సైన్యంతో రకరకాల వీడియోలు రూపొందించి పోస్ట్ చేస్తున్నారు.. వాస్తవానికి ప్రజలు తిరస్కరిస్తేనే కదా అధికారాన్ని కోల్పోయింది.. ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది.. మరి ఆ మాత్రం సోయి ఆ రాజకీయ పార్టీల నాయకులకు ఎందుకు లేకుండా పోయింది.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారు.. ఏ విధంగా హింసించారు అనేది ఆ నాయకులకు గుర్తుకు రాదా.. పోనీ గుర్తుకు ఉండదా.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక వీడియోను కొంతమంది తెగ సర్కులేట్ చేస్తున్నారు. ఆ వీడియోలో రెండు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు కెసిఆర్, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. గతంలో వీరిద్దరూ ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పుడు.. భాయీ భాయీ అన్నట్టుగా తిరిగేవారు. అంతేకాదు ఒకరికి ఒకరు సహాయం కూడా చేసుకున్నారు. ఈ క్రమంలో వారిద్దరూ మళ్లీ అధికారంలోకి రావాలని.. వారిద్దరి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయని కొంతమంది గతంలో ఉన్న దృశ్యాలను వీడియోలుగా రూపొందించి సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారు. అంతేకాదు వీరిద్దరూ తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా రావాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.. వాస్తవానికి ఈ మాటలు అంటున్నది ప్రజలు కాదు.. సామాన్యులు అంతకన్నా కాదు. కేవలం ఈ పార్టీల పెయిడ్ సోషల్ మీడియా గ్రూపులు..ముందుగానే చెప్పినట్టు ప్రజలతో సంబంధాలను పెంచుకోవడానికి నేటి కాలంలో రాజకీయ నాయకులు ఇష్టం చూపించడం లేదు. ఆసక్తిని ప్రదర్శించడం లేదు. కోటలాటి గృహాలలో ఉండుకుంటూ%ొూ% ఇనుప కాంచన నిర్మించుకుంటూ అందులో నివసిస్తున్నారు. అలాంటి వారికి అధికారాన్ని తిరిగి తెప్పించడానికి కొంతమంది సోషల్ మీడియాలో గంగ వెర్రులు ఎత్తుతున్నారు. లేనిపోని ప్రచారం చేసి ఏదో జరిగిపోతుంది అనే భ్రమ కల్పిస్తున్నారు.

# కరెంట్ కు తల్లికి వందనానికి లింక్...

**హైదరాబాద్ పెన్ పవర్:**

రాష్ట్రవ్యాప్తంగా తల్లికి వందనం నిధులు జమ చేసినట్లు చెబుతోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మందికి పైగా అర్హులు ఉన్నట్లు తేల్చింది. కానీ రకరకాల కారణాలు చెబుతూ ఈ జాబితాలో చాలా వరకు కోత పడింది. ముఖ్యంగా 300 యూనిట్ల విద్యుత్ వినియోగం అంటూ అనర్హుల జాబితాలో చేర్చడం ఆందోళన కలిగిస్తోంది. అసలు విద్యుత్ బిల్లుల విషయంలో అస్పష్టత కొనసాగుతోంది. ట్రూ అప్ చార్జీలు పెరిగాయని ఒకసారి.. తగ్గాయని మరోసారి.. ఇలా విద్యుత్ చార్జీల్లో వ్యత్యాసం కనిపించింది. అయితే ఇది సర్వసాధారణ చర్యగా భావించిన సామాన్యులకు ఇప్పుడు తల్లికి వందనం రూపంలో షాక్ తగిలింది. మీరు నిర్దేశించిన యూనిట్ల కంటే అధికంగా విద్యుత్ వినియోగించారంటూ తల్లికి వందనం పథకంలో కోత విధించారు. దీనికి తోడు సాంకేతిక సమస్యలు, ఆధార్ సీడింగ్ అంటూ కొత్త మెలికలు పెట్టి భారీగా కోత విధిస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు లబోదిబోమంటూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారువిద్యుత్ వినియోగం300 యూనిట్ల కంటే అధికంగా ఉంటే జగన్ సర్కార్ అమ్మ ఒడి పథకాన్ని నిలిపివేసింది. అప్పట్లో దీనిని తప్పు పట్టింది కూటమి. కరెంటు ఎక్కువ కాలిస్తే పథకం నిలిపివేస్తారా అని నిలదీసింది. ఇప్పుడు అదే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చింది. కరెంటు ఎక్కువగా వినియోగిస్తే పథకం ఇవ్వలేమంటూ తేల్చేసింది. అయితే సామాన్యుడికి విద్యుత్ చార్జీల విషయంలో అవగాహన లేదు. అందుకే విద్యుత్ వినియోగం విషయంలో ఏం చేయాలో పాలు పోక.. వచ్చిన బిల్లును కట్టుకుంటూ ముందుకు సాగాడు. కానీ తీరా ఇప్పుడు పథకం అమలు విషయానికి వచ్చేసరికి షాక్ తగిలేలా కూటమి సర్కార్ విద్యార్థుల తల్లిదండ్రులకు చేదు వార్త వినిపించింది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా తల్లుల ఖాతాలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్ తల్లికి వందనం నిధులు జమ చేశారు. కానీ సాయంత్రానికే ప్రతి గ్రామంలో పదిమందికి తగ్గకుండా విద్యుత్ వినియోగం అధికం చేశారన్న నెపంతో పథకాన్ని నిలిపివేశారు. దీంతో కొందరు తల్లులకే వందనమా అంటూ సెటైర్లు పడుతున్నాయి. ఒక ఏడాది సాయాన్ని ఇప్పటికే హరించారు. ఇప్పుడు వస్తుందనుకున్న తల్లికి వందనం పథకం రాకపోయేసరికి సగటు లబ్ధిదారుడు కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహంగా ఉన్నాడు. కనీసం ముందస్తుగా మార్గదర్శకాలు, వినతులు స్వీకరించి ఉంటే ఇటువంటి సాంకేతిక సమస్యలు అధిగమించే అవకాశం ఉంది. కానీ ఉన్నపలంగా మార్గదర్శకాలు జారీ చేయకుండా.. కొందరి లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసి.. 300 యూనిట్ల విద్యుత్ వినియోగం పేరిట కొత్త విధించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మరికొందరు 300 యూనిట్ల విద్యుత్ వినియోగించకుండానే పథకానికి అనర్హుల పేరిట తేల్చేయడంపై కూడా విమర్శలు వస్తున్నాయి. ఇదేమని సచివాలయాలకు వెళ్తుంటే.. విద్యుత్ కార్యాలయాలకు పంపిస్తున్నారు. విద్యుత్ కార్యాలయాల వద్దకు వెళితే అంతా సరిగ్గా ఉంది సచివాలయాలకు వెళ్ళండి అంటూ సూచిస్తున్నారు. దీంతో సామాన్యుడికి అర్థం కావడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో లేని నిబంధనలు.. ఇప్పుడు తెరపైకి రావడం పై ఎక్కువ మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరెంటు ఎక్కువ కాల్చితే.. పథకాలు నిలిపివేస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు విద్యుత్ చార్జీలు పెరిగాయి. కుటుంబ అవసరాల కోసం విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో కొంతమంది అధికంగా విద్యుత్ వినియోగించారు. సాధారణంగా వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువ. దీంతో ఏడాది ప్రాతిపదికగా తీసుకొని విద్యుత్ వినియోగాన్ని లెక్కించలేదు. 250- 300 యూనిట్ల మధ్య విద్యుత్ వినియోగించిన వారిని సైతం అనర్హులుగా తేల్చడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీనికి తోడు సాంకేతిక సమస్యలు ఉండనే ఉన్నాయి. తల్లికి వందనం అనేది విద్యా శాఖ తో పాటు సచివాలయాలు, ఆపై విద్యుత్ శాఖ, రవాణా శాఖ వంటి అంశాలతో ముడిపడి ఉంది.

## నేతన్నలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

**హైదరాబాద్ పెన్ పవర్:** వేలాది మంది నేతన్నలకు లబ్ధిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచేలా ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే విషయాన్ని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత వెల్లడించారు. సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. ఏపీసీవోకు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలు కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు మరియు ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు.బ్లీచింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.129 నుంచి రూ.148లకు (15%), డైయింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.362 నుంచి రూ.434లకు (20%) పెంచారు. ఇక బెడ్‌షీట్ నేత మజూరి రూ.83 నుంచి రూ.100లకు (20%) మరియు టవల్ నేత మజూరి రూ.31 నుంచి రూ.40లకు (30%) పెంచడం జరిగిందని మంత్రి వివరించారు. ఫలితంగా ఒక్కో నేతన్నకు నెలకు అదనంగా రూ.3 వేల ఆదాయం రానున్నదన్నారు.దేశంలోనూ, రాష్ట్రంలోనూ గ్రామీణ ఉపాధిలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపైనే ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారని మంత్రి సవిత గుర్తు చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు చేదోడుగా ఉండేందుకై ఎగ్జిబిషన్లు, విక్రయదారులు, కొనుగోలు దారుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఆధునిక డిజైన్లపై నేతన్నలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు.ఎన్నికల సమయంలో చేనేతలకు 50 సంవత్సరాలకే ఫించను ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతి నెలా రూ.4 వేల చొప్పున దాదాపు 92,274 మంది నేతన్నలకు ఫించను అందజేస్తున్నట్లు తెలిపారు. నేతన్న మగ్గాలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నామని వెల్లడించారు. గృహ నిర్మాణ పథకం కింద కూడా నేతన్నలకు రూ.50 వేలు అదనంగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

**చేనేత, హస్తకళల నూతన డిజైన్ల పోటీలు – మంత్రి సవిత**

రాష్ట్రంలోని నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ఆప్కో, లేపాక్షి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 17 నుంచి 30 రోజుల పాటు నూతన డిజైన్లను కళాకారుల నుంచి స్వీకరిస్తున్నామన్నారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని మంత్రి లిపారు.ఆప్కో, లేపాక్షి పనితీరు మరింత మెరుగుపరచడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం తో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. ఆప్కో, లేపాక్షిలో జవాబుదారీతనం, పారదర్శకతను బలోపేతం చేయడం, లాభాల బాటలో పయనించేలా చేయడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యం అన్నారు.

## ఏపీలో నాలా చట్టం రద్దు..

**హైదరాబాద్ పెన్ పవర్: :** ఏపీ రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులు రానున్నాయి. నాలా చట్టం రద్దుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దీనిపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ లోతుగా అన్ని విషయాలను పరిశీలిస్తోంది. తుది ముసాయిదా ప్రతిపాదనల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఆదేశాలు ఇచ్చిందివ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఏపీ అగ్రికల్చర్ ల్యాండ్(కన్వర్షన్ ఆఫ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్) యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు విధివిధానాలు రూపొందించనున్నారు. ఈ మేరకు మంత్రివర్గం ఉపసంఘం ఆదేశాలను జారీచేసింది.వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలోనే దీన్ని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ప్రకటించారు. ఇదే విషయంతో పాటు రెవెన్యూ శాఖలో తీసుకురావాల్సిన అంశాలపై కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటైంది.ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో మూడోసారి భేటీ అయ్యింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఈ భేటి జరిగింది. ఇందులో అనగాని సత్యప్రసాద్ తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నాలాను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమేటిక్ గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రులు చెప్పారు. భూ మార్పిడి అత్యంత సులభంగా జరగాలని అభిప్రాయపడ్డారు. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఎలా చేయాలనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.తదుపరి సమావేశంలో అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చించనున్నారు. నిర్ణయించిన విధివిధానాలను మంత్రివర్గం ముందు పెడతామని మంత్రులు చెప్పారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ%ొూ%. ప్రజలకు ఇబ్బందిగా మారిన నాలాను రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అంతేకాక నాలా ట్యాక్స్ కూడా ఎక్కువగా ఉందని పలు సంఘాల నుండి అభ్యంతరాలు వచ్చాయన్నారు. ఆ ట్యాక్స్ ను కూడా ఎంతమేరకు తగ్గించవచ్చో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వీలైతే ఈ ప్రతిపాదనలను జూన్ 19న జరిగే మంత్రివర్గ సమావేశంలో పెట్టి చర్చిస్తామని తెలిపారు.

## ఖరీఫ్ ప్రణాళికలు రెడీ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఇందుకు అనుగుణంగా గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేశారు.. పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో భూములకు కాలువల ద్వారా ఇప్పటికే నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు. జూలై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు.రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, కందులు, వేరుశనగ, ప్రత్తిసాగు చేస్తుండగా... వేరుశనగ, ప్రత్తి సాగు తగ్గుతూ వస్తోందని పేర్కొన్నారు. కందుల సాగుమాత్రం పెరిగిందని%ొూ% వరి సాగు స్థిరంగా కొనసాగుతోందని అధికారులు చెప్పారు 20 ఏళ్లుగా పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ 14 తుఫాన్లను ఎదుర్కొంది. వీటిలో 5 తుఫాన్లు అక్టోబర్‌లో, 6 తుఫాన్లు నవంబర్‌లో, 3 తుఫాన్లు డిసెంబర్‌లో రాష్ట్రంపై ప్రభావం చూపాయి. అక్టోబర్‌లో వచ్చే తుఫాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాలకు నష్టం కలిగించాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో తుఫాన్ల ప్రభావం తగ్గేలా ఖరీఫ్ సాగు ఉండాలని అధికారులకు సీఎం సూచించారు365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు%ొూ% అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని ప్రస్తావించారు. అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు.వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండిచేలా రైతులను ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు.హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పర్చూరు ఏఎంసీలో ప్రారంభించామని, దీనిపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. హెచ్డీ బర్లీ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కోకో, మామిడి కొనుగోళ్ల వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా కొత్తగా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 సేవలు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు.ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూసారాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఎరువులు, పురుగుమందుల వినియోగంపై తాజా సమాచారం ఉండాలన్నారు. రాష్ట్రంలో గత ఏడాది పంటకాలంలో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ ఏడాది దానిని 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.

# అన్నీ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలేం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాథపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకు అనుగునంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అందిస్తున్నామని,

ఉద్యోగస్తులు వారి బాకీలు, వారికి 5 డీఏ లు పెండింగ్ ఉన్నాయి వారికి 10 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, అన్ని గత ప్రభుత్వం చేసి పోయిన ఘనతేనని అన్నారు. , అయిన అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, మీనాక్షీ నటరాజన్ వచ్చిన నాటి నుండి కష్టపడే వారికి పదవులు ఇవ్వాలని నిర్ణయించారని, మొన్న ఇచ్చిన మంత్రి పదవులలోనూ అందరికీ అవకాశం ఇచ్చామని, పదవులు ఊరికే రావు కష్టపడే వారికే వస్తాయని అన్నారు.

మీరు ఏ గ్రామానికి రమ్మంటే ఆగ్రామానికి వస్తానని, మీరు ఐక్యంగా లేకుంటే మీ మధ్యలో బిఆర్ఎస్ వాళ్ళు గొడవ పెట్టీ వాళ్ళు ఎగేసుకుని పోతారని ముఖ్య కార్తల సమావేశంలో మంత్రి తుమ్మల అన్నారు.

# గచ్చిబౌలి లో పలు పబ్బులపై ఎస్ఓటి దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలిలోని పలు పబ్బులపై సైబరాబాద్ ఎస్వోటీ అధికారులు దాడులు నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ టెర్మనల్ మాల్ లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలను పసిగట్టే శునకాలను వినియోగంచారు. ఈ తనిఖీల్లో నలుగురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. డీజీ ప్లేయర్ శివ సైతం డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు. రణ.

## పాలకోడేరులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పర్యటన

## అనుమతుల్లేని భవంతిని కూల్చేయాలని ఆదేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అర సెంటు స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు.పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు.గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేసారని తెలిపారు.

అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి కి రావడానికి సిద్ధమైయారు. అయనను అడ్డుకోవడానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,జెసి అనుచరులు సిద్దమయ్యారు,. ఈ నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వాలని పెద్దారెడ్డి రోడ్డు పైనే బైఠాయించారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ ప్రారంభ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న పలువూరు ప్రముఖులు మంత్రి నారాయణ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ న్ సుబ్రమణ్యన్,మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ.దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయనకి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దమ్ముంటే నిరూపించండి

# వైసీపీకి లోకేష్ మరో సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం డబ్బులో రూ.2వేలు తన ఖాతాలో పడుతున్నట్లు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని, లేకుంటే చట్టప్రకారం ముందకు వెళతానని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వైసీపీకి సవాల్ విసిరారు. “తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారంపై కఠినమైన చర్యలు ఉంటాయి” అని వైసీపీని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

## ఏపీలో టాలీవుడ్ కు మంచి రోజులేనా

# సీఎంతో పెద్దల భేటీ




**హైదరాబాద్ పెన్ పవర్:**
: ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఎట్టకేలకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఏపీ సీఎం చంద్రబాబును కలవనున్నారు. వాస్తవానికి అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే ముఖ్యమంత్రిని సినీ ప్రముఖులు కలవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం లేదు. అయితే సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మాత్రం సినీ పెద్దలు కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. పనిలో పనిగా తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. అయితే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని సినీ పరిశ్రమ పెద్దలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. త్వరలో మీరంతా సీఎం చంద్రబాబును కలవాలని సూచించారు. అయితే ఇటీవల హరిహర వీరమల్లు సినిమా విడుదల ప్రకటన వచ్చింది. అంతకంటే ముందే సినిమా థియేటర్ల బంద్ ప్రతిపాదన వచ్చింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. చిత్ర పరిశ్రమ కోసం తాను కృషి చేస్తుంటే తనకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా? అంటూ పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు తర్వాత జరిగిన పరిణామాలతో ఈ నెల 15న సినీ పరిశ్రమ పెద్దలు ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ విస్తరించే ప్రయత్నం జరగడం లేదు. కేవలం హైదరాబాద్ కు సినిమా షూటింగులు పరిమితం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కేవలం సినిమా మార్కెట్ కు పరిమితం అయింది. విశాఖలో షూటింగులు జరుగుతున్నా హైదరాబాద్ స్థాయిలో మాత్రం సాగడం లేదు. అవుట్ డోర్ షూటింగ్ లలో భాగంగా గోదావరి జిల్లాల్లో సైతం మునుపటి మాదిరిగా జరగడం లేదు. విజయవాడ తో పాటు తిరుపతి పరిసర ప్రాంతాలు షూటింగులకు అనుకూలంగా ఉన్నా సినీ నిర్మాతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అటు విశాఖ మన్య ప్రాంతం సినిమా షూటింగులకు అనుకూలం. అయితే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరణకు ఇదే సరైన సమయం. ఎందుకంటే ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ విస్తరణకు.. ఆ రంగ ప్రముఖులకు కీలక సూచనలు ఇస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోందిసినిమా మాధ్యమం పై ఆధారపడి వేలాది మంది బతుకుతున్నారు. అలాగే ఇదో ఎంటర్టైన్మెంట్రంగంగా ఉంది. ప్రజలకు వినోదం పంచుతోంది. అయితే సినిమాల మాటున దోపిడీ జరుగుతోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. ప్రధానంగా సినిమా థియేటర్ల లో టికెట్ల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్నాయి. అక్కడ లభించే కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలంటే సామాన్యుడికి వీలుపడదు. సెలవు రోజున సగటు చిన్న కుటుంబం సినిమాకు వెళ్తే.. జేబులో వెయ్యి రూపాయలు ఉండాల్సిందే. అంతలా బాదుడు ఉంటోంది. ఒక సినిమా పది రోజులు ప్రదర్శిస్తేనే హిట్ టాక్ వచ్చే రోజులు ఇవి. అందుకే ఆ కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుడి నుంచి బాదుడు తప్పడం లేదు. అందుకే థియేటర్లకు రాయితీలు ఇవ్వాలి. ఆపై సినిమా షూటింగులకు తగ్గట్టు ఏపీని విస్తరించాలి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఇవి చేస్తేనే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరిస్తుంది. నలుగురికి ఉపాధి దొరుకుతుంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. కానీ ఇంతవరకు తెలుగు సినీ పరిశ్రమ విస్తరణ జరగలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప కార్యరూపం దాల్చలేదు. సినీ పరిశ్రమ ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుంటే.. మార్కెట్ విస్తరణకు మాత్రం ఏపీ ఉపయోగపడుతోంది. చిన్న సినిమాల నుంచి పెద్ద సినిమాల వరకు ఎవరికీ వారే సినిమా టిక్కెట్ల ధర పెంపునకు ఏపీ ప్రభుత్వ అనుమతి తీసుకుంటున్నారు. కానీ ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరించాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరణకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కానీ ఎక్కడో ప్రయత్న లోపం జరుగుతోంది. ఆపై సినీ పరిశ్రమ నుంచి కూడా మద్దతు కరువవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబుకు సినీ పరిశ్రమ పెద్దలు కలవనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ కలయిక మర్యాదపూర్వకంగా కాకుండా.. ఏపీలో పరిశ్రమ విస్తరణ, సగటు ప్రేక్షకుడకు అదనపు బాదుడు లేకుండా వినోదం పంచడం వంటి చర్యలపై దృష్టి పెడితే ఎంతో మేలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# గద్గర్ అవార్డ్స్ లో గద్దర్ మిస్సింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఖ
ఏం చేసినా వివాదమే.. ఏదో ఒక లోపమే.. సోషల్ మీడియాలో రభస అవుతున్నది. ప్రధాన మీడియా దెప్పి పొడుస్తోంది. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. చివరికి ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు.. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ప్రభుత్వ వైఫల్యమా? విపరీతమైన నిర్లక్ష్యమా? అనేది అంతు పట్టడం లేదు .

అప్పుడెప్పుడో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంది అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఆ పురస్కారాలను ఇచ్చింది లేదు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తానికే ఆ అవార్డులను కోల్డ్ స్టోరేజ్ లో పడేసింది. దాదాపు దశాబ్ద కాలంగా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇచ్చింది లేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి పురస్కారాలు అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో వాగ్గేయకారుడుగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ స్మృత్యర్థం అవార్డును ప్రకటించారు రేవంత్ రెడ్డి. గద్దర్ పేరు మీద ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ నటినటులకు, సాంకేతిక నిపుణులకు, ఇతర బృందాలకు పురస్కారాలను అందిస్తామని వెల్లడించారు. అంతేకాదు అవార్డుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సినీ నటి జయసుధ, ప్రఖ్యాత నిర్మాత దిల్ రాజులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఇతర సాంకేతిక బృందాలకు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. శనివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం చేసిన తప్పు వివాదంగా మారింది. సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు ఫోటోలను మాత్రమే ప్రచురించారు. గద్దర్ అవార్డుకు సంబంధించిన ప్రతిమను కూడా అందులో ప్రముఖంగా చూపించారు. అయితే టీజీఎఫ్ఏ పేరుమీద ఈ ఆహ్వాన పత్రికను ముద్రించారు. అయితే ఈ ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించడం మర్చిపోయినట్టున్నారు. ఆహ్వాన పత్రిక ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో వివాదం మొదలైంది. అసలే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి.. బజార్లో నిలబెట్టడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈలోగా ఈ ఆహ్వాన పత్రిక విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నెగిటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. ఇన్నేళ్లపాటు అవార్డులు ఎందుకు ఇవ్వలేదు? అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి%ొ% అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని విషయాన్ని పక్కనపెట్టి.. రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇంత జరుగుతున్నప్పటికీ.. ఇంతలా నెగటివ్ ప్రచారం చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం తరఫునుంచి ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు. అఫ్ కోర్స్ ఇటీవల

కాలంలో భారత రాష్ట్ర సమితి ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా.. ఏ స్థాయిలో విమర్శలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన ఉండటం లేదు. ఆ పార్టీలో అధికార ప్రతినిధులు ఉన్నామంటే ఉన్నారు. పదవుల కోసం పైరవీలు చేయడం తప్ప.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప.. వారు పార్టీ కోసం చేస్తున్నది ఏమీ లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక ఎప్పటి లాగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. యధావిధిగా కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. పాపం చేసింది కూడా చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది. చేసే పనిలో ఫర్ఫెక్షన్ వదిలేసి వివాదాల పాలయ్యే దారుణం ఆ నాయకత్వానిది.. పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎప్పుడు తన తప్పులు సరిదిద్దుకుంటుందో.. ఎప్పుడు వివాదాలకు ఆస్కారం ఇవ్వకుండా చూసుకుంటుందో..


# డుప్లెసిస్ కెప్టెన్సీ అదుర్స్: చివరి ఓవర్లో 9 పరుగులు.. పార్ట్ టైం బౌలర్ మ్యాజిక్



**హైదరాబాద్ పెన్ పవర్:** గెలవాలంటే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాలి. ఈ సమయంలో క్రీజ్ లో ఉన్న బ్యాటర్ కంటే కూడా బౌలర్ పైనే ఎక్కువగా ఒత్తిడి ఉంటుంది. విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు ఉన్నప్పటికీ స్టార్ బౌలర్లను సైతం నమ్మలేని పరిస్థితి.

అయితే ఫాఫ్ డుప్లెసిస్ మాత్రమే ఒక పార్ట్ టైం బౌలర్ కు బంతి అప్పగించి తమ జట్టుకు విజయాన్ని అందించాడు. మేజర్ లీగ్ క్రికెట్ లో శనివారం (జూన్ 14) ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ లో ఈ సూపర్ చివరి ఓవర్ డ్రామా చోటు చేసుకుంది. 187 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఎంఐ న్యూయార్క్. చివరి ఓవర్లో 9 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. ఈ దశలో చివరి ఓవర్ వేయడానికి లెగ్ బ్రేక్ స్పిన్నర్ మొహమ్మద్ మొహ్సిన్ సిద్ధంగా ఉన్నాడు. అయితే డుప్లెసిస్ మాత్రం చివరి ఓవర్ న్యూజిలాండ్ పార్ట్ టైం బౌలర్ డారిల్ మిచెల్ చేతికి ఇచ్చాడు. అప్పటికే మూడు ఓవర్లలో 50 పరుగులిచ్చి భారీగా పరుగులిచ్చిన మిచెల్ కు బౌలింగ్ ఇవ్వడంతో సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. మిచెల్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టాడు. వేరియేషన్స్ చూపిస్తూ ఆరు చక్కని బంతులను వేశాడు. 9 పరుగులు కావాల్సిన దశలో కేవలం 5 పరు గులే ఇచ్చి మ్యాచ్ ను గెలిపించాడు. నాలుగో బంతికి పరుగులేమీ రాకపోగా.. మిగిలిన ఐదు బంతుల్లో 5 సింగిల్స్ వచ్చాయి. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నవీన్ ఉల్ హక్, ధిల్లాన్ ఉండడం వలన పరుగులు రాలేదు. దీంతో టెక్సాస్ సూపర్ కింగ్స్ 3 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఎంఐ న్యూయార్క్ 8 వికెట్ల నష్టానికి 182 పరుగులకే పరిమితమై 3 పరుగుల తేడాతో ఓడిపోయింది.


# కొత్త క్యాచింగ్ రూల్.. ఇకపై బౌండరీ దగ్గర అలా పడితేనే ఔట్






**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఐసీసీ బౌండరీల దగ్గర పట్టే క్యాచ్ ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో కొత్త క్యాచ్ నియమాన్ని తీసుకురాబోతున్నాయి. బ్యాటర్ బంతిని బౌండరీని తరలించే క్రమంలో బౌండరీ దగ్గర ఫీల్డర్లు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా కనిపిస్తాయి. సిక్సులు, ఫోర్లు వెళ్లే బంతిని ఫీల్డర్లు తమ అత్యుత్తమ ఫీల్డింగ్ సామర్థ్యాలతో అడ్డుకొని అద్భుతమైన క్యాచ్ లు అందుకుంటారు. ఈ క్రమంలో బౌండరీని పదే పదే దాటుతూ ఆ తర్వాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి క్యాచ్ లతో బ్యాటర్లకు అన్యాయం జరుగడమే కాదు.. వివాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో ఈ రూల్ కు చెక్ చెబుతూ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ కీలక ప్రకటన చేసింది. ఈ రూల్ ప్రకారం బౌండరీ లైన్ వెలుపల అనేక సార్లు గాల్లోకి ఎగిరి బంతిని పట్టుకునే క్యాచ్‌లను నాటౌట్ గా పరిగణించనున్నారు. ఫీల్డర్ బౌండరీ రోప్ దాటి ఉన్నప్పుడు బంతిని ఒక్కసారి మాత్రమే తాకగలడు. మొదటి టచ్ తర్వాత, క్యాచ్ పూర్తి చేయడానికి ఫీల్డర్ ఫీల్డ్ లోపలికి రావాలి. గతంలో ఒక ఫీల్డర్ బౌండరీ దాటి బంతిని గాల్లోకి అనేకసార్లు విసిరేయవచ్చు. పాదాలు బౌండరీ లైన్ తాకకపోతే ఎన్ని సార్లైనా బౌండరీ రోప్ టచ్ చేయవచ్చు. కానీ ఇప్పుడు ఒకసారి మాత్రమే బౌండరీ రోప్ దాటాలి. అదే విధంగా బంతిని ఫీల్డర్ మొదటిసారి బౌండరీ వెలుపల నుంచి తాకిన సమయంలో.. అది క్యాచ్‌గా పరిగణించాలంటే ఆ ఫీల్డర్ తప్పనిసరిగా మైదానం లోపల ల్యాండ్ అవ్వాలి. లేకపోతే తన సహచరుడు క్యాచ్ పూర్తి చేసే ముందు ఫీల్డర్ తిరిగి మైదానంలోకి రాలేకపోతే బౌండరీగా లెక్కిస్తారు.

# ట్రోలింగ్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ వరకు: బవుమాకు లార్డ్స్ ప్రేక్షకులు అరుదైన గౌరవం






**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. మూడో రోజు సౌతాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు వద్ద బ్యాటింగ్ చేసిన ఈ సఫారీ కెప్టెన్ నాలుగో రోజు 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. నాలుగో రోజు బ్యాటింగ్ కు దిగి ఓవర్ నైట్ స్కోర్ కు ఒక్క పరుగు మాత్రమే జోడించాడు. కమ్మిన్స్ వేసిన ఇన్నింగ్స్ 59 ఓవర్ చివరి బంతిని బవుమా బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. దీంతో జట్టు స్కోర్ 217 పరుగుల వద్ద సౌతాఫ్రికా మూడో వికెట్ కోల్పోయింది. బవుమా ఔటై పెవిలియన్ కు వెళ్తున్న సమయంలో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రోటీస్ కెప్టెన్ ఆటకు ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొడుతున్న

వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభంలో హామ్ స్ట్రింగ్‌తో ఇబ్బంది పడినా జట్టు కోసం పట్టుదలతో బ్యాటింగ్ చేశాడు. చికిత్స అందించినప్పటికీ.. పరుగెత్తడం కష్టంగా ఉన్నప్పటికీ బవుమా పోరాడిన తీరు అద్భుతమనే చెప్పాలి. మార్క్రంతో కలిసి బవుమా మూడో వికెట్ కు 147 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

మ్యాచ్ విషయానికి వస్తే సౌతాఫ్రికా విజయం దిశగా దూసుకెళ్తుంది. నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సఫారీలు ప్రస్తుతం 71 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఓవర్ నైట్ బ్యాటర్ బవుమా (66), స్టబ్స్ (8) ఔటయ్యారు. క్రీజ్ లో మార్క్రం (120) ఉన్నాడు. సౌతాఫ్రికా గెలుపుకు మరో 40 పరుగులు అవసరం. మరోవైపు ఆస్ట్రేలియా గెలవాలంటే 6 వికెట్లు తీయాల్సి ఉంది.

# గోపీచంద్ 33..ఇద్దరికీ విషమ పరీక్షే!

టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్, అండ్ హీమాన్ ఫిజిక్ ఉన్న హీరోల్లో గోపీచంద్ ఒకరు. హరీఓగా కెరీర్ ప్రారంభించి మళ్లీ విలన్‌గానూ నటించి ఆకట్టుకున్న గోపీచంద్ ఆ తరువాత కథానాయకుడిగా తన మార్కు సినిమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే ఇంత టాలెంట్ ఉన్న ఈ హీరో కమర్షియల్ హిట్ మాట విని ఏళ్లవుతోంది. – సీటీమాం– తో ఫరవాలేదు అనిపించుకున్నా కమర్షియల్ బ్లాక్ బస్టర్లని మాత్రం ఇంత వరకు సొంతం చేసుకోలేకపోయాడు.మారుతిని నమ్మి – పక్కా కమర్షియల్ అన్నా..శ్రీవాసుని నమ్మి రామబాణం వేసినా.. కన్నడ దర్శకుడిపై నమ్మకంతో – భీమా– చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి శ్రీను వైట్ల హిట్టిస్తాడని విశ్వసిస్తే – విశ్వం– అడ్రస్ లేకుండా పోయింది. హిట్ సినిమా చేయాలని, ట్రాక్‌లోకి మళ్లీ రావాలని గోపీచంద్ చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో తను సంకల్ప్‌రెడ్డిని నమ్మి ఓ భారీ యాక్షన్ డ్రామాని చేస్తున్నాడు. – ఘాజీ– సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న సంకల్ప్‌రెడ్డి ఆ తరువాత అంతరిక్షం 9000 KMPH, హిందీతో IB71 సినిమాలు చేసి నిరాశపరిచాడు.




ఇప్పుడు హిట్టు కోసం ఎదురు చూస్తున్న గోపీచంద్‌తో కలిసి ఓ భారీ ఫాంటసీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్‌పై ఈ మూవీని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. గోపీచంద్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్‌తో పాటు హీరో లుక్‌ని విడుదల చేశారు. గ్లింప్స్‌లో గోపీచంద్ లుక్, ఆయన మేకోవర్, వారియర్‌గా కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా కథలకు ప్రాధాన్యతనిచ్చే సంకల్ప్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం సరికొత్త వారియర్ కథని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న గోపీచంద్‌కి కావాల్సింది ఇలాంటి కథే కావడం, ఆయన గెటప్ కూడా అందుకు తగ్గట్టుగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరి దృష్టి పడింది.

అయితే చాలా కాలంగా సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న హీరో గోపీచంద్‌కు, ఘాజీ తరువాత హిట్టు మాట వినని దర్శకుడు సంకల్ప్‌రెడ్డికి ఈ ప్రాజెక్ట్ ఓ విషమ పరీక్ష అని చెప్పక తప్పదు. వీరిద్దరు చాలా కాలంగా సక్సెస్ కోసంఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ సినిమా వారి కెరీర్‌కు కీలకంగా మారనుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సంకల్ప్‌రెడ్డి, హీరో గోపీచంద్ ఈ ప్రాజెక్ట్‌ని నెవర్ బిఫోర్ అనే స్థాయిలో తెరపైకి తీసుకురాగలిగితే అనుకున్నట్టుగా ఇద్దరూ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకోవడం ఖాయం.

**హరి హర వీర మల్లు ప్రమోషన్స్ ప్రారంభించిన నిధి అగర్వాల్**



**ఎత్నిక్ గ్లామ్‌లో శ్రీముఖి యాంక రింగ్ హార్ట్స్**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com